Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 06.03.2015, శుక్రవారం సంపుటి : 34 సంచిక : 40 పేజీలు : 12, వెల : ₹ 5



Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

కలవని మనసుల కాపురం ఎలా ఉంటుందో మనం చూస్తూనే ఉంటాం... మనసులు కలవని పెళ్లిళ్లు మున్నాళ్లకే పెటాకులవుతుంటాయి. రాజకీయాలలో వివిధ పార్టీల మధ్య కుదిరే పొత్తులు కూడా అలాంటివే! రాజకీయాలలో అవకాశవాదం, అధికారంపై వ్యామోహం తప్ప ప్రేమ, అభిమానం, ఆత్మీయత ఎక్కడా కనిపించవు. కాబట్టి పెళ్లిళ్ల కంటే కూడా పార్టీల మధ్య బంధాలు అత్యంత తొందరగా విచ్ఛిన్నమవుతుంటాయి.






## బీజేపీ - టీడీపీ
# కలహాల కాపురం

ప్రస్తుతం తెలుగుదేశం – బీజేపీల మధ్య ఎన్నికల ముందు కుదిరిన పొత్తు విడాకుల బాట పట్టింది. ఎన్నికలకు ముందు ఓట్లు, సీట్లు లక్ష్యంగా రెండు పార్టీలు కూడా బలవంతపు బంధాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ఇప్పుధు ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం వాళ్లు ఆరాట పడుతుం డడంతో కాపురంలో కలతలు రేగాయి. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకునే పనిలో పడ్డారు.

బీజేపీకి టీడీపీ మిత్రపక్షం. కాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలుగుదేశాన్ని విపక్షం కంటే హీనంగా చూస్తుంది. తెలంగాణ సిఎం కేసీఆర్‌కు ఇచ్చినంత విలువ కూడా ఆంధ్రా సిఎం చంద్ర బాబుకు ఇవ్వడం లేదు. కేంద్ర రైల్వే బడ్జెట్‌లోను, ఆర్థిక బడ్జెట్‌లోను రాష్ట్రానికి ఇచ్చిన నిధులు చూసి తెలుగుదేశం వాళ్ల కళ్లు బైర్లు కమ్మాయి. ప్రస్తుతం విభజనతో ఆర్థికంగా వెనుకబడి వుంది ఆంధ్ర ప్రదేశే! విభజన సమయంలో ఏపీకి పార్లమెంటు సాక్షిగా కొన్ని హామీలిచ్చారు. నూతన రాజధాని నిర్మాణానికయ్యే వ్యయాన్ని భరించడంతో పాటు రెవెన్యూ లోటును భర్తీ చేయడం, ఏపికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం (మిగతా 10వ పేజీలో)


# రాజధానిలో రాజకీయ సెగలు



## అటు పవన్... ఇటు జగన్

చంద్రబాబు సింగపూర్ కలలు కంటున్న తుళ్లూరు రాజధానిలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. విపక్షాలు మూకుమ్మడిగా కదులుతున్నాయి.

కొందరు రైతుల నుండి బలవంతంగా భూములు తీసుకుంటారా అని చంద్రబాబుపై (మిగతా 10వ పేజీలో)





స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు
నిర్యాణం - 06.03.2001

14వ వర్ధంతి

పూజ్యులు
స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు
స్వర్గస్థులై 06.03.2015 నాటికి
పద్నాలుగు సంవత్సరాలు నిండుతాయి.
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు:
వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
గ్లోబల్ కాంట్రాక్టర్, రామ్మూర్తినగర్, నెల్లూరు.

# తీరప్రాంత గ్రామాల ప్రగతికి కృషి చేస్తా

**- తిరుపతి ఎంపి వరప్రసాద్‌రావు**

వాకాడు మండలంలోని తీరప్రాంత గ్రామాల ప్రగతికి కృషి చేస్తామని తిరుపతి ఎంపి వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. ఈ నెల1న వాకాడు మండలంలోని నవాబ్‌పేటలో రూ.50లక్షలతో నిర్మించిన మసీదు ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా తొలుత ఆయన మండలంలోని రాయిదొరువులో గ్రావెల్‌రోడ్డును, మంచినీటి పథకాన్ని, వీధిలైట్లను ప్రారంభించారు. అనంతరం, ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదన్నారు. దుగరాజపట్నం పోర్ట్ విషయాన్ని బడ్జెట్‌లో ప్రస్తావించలేదని స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుకు రాగా, మైనర్‌పోర్ట్ అభివృద్ధికి మాత్రమే నిధులు కేటాయించారని, అయితే దుగరాజ పట్నం పోర్ట్ కోసం తాము ఖచ్చితంగా పోరాడి సాధిస్తామని స్పష్టం చేశారు. ఇక్కడి తీరప్రాంతాల గ్రామ ప్రజల సౌకర్యార్థం చినతోటలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ నవాబుపేట ప్రజల రుణం తీర్చుకుంటానని, వాకాడు మండలంలోని ప్రజల కష్టాలు తీర్చేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. మండలంలోని రైతులు, ప్రజలు సాగునీటి కోసం, తాగునీటి కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాకాడు స్వర్ణముఖి నదికి తెలుగు గంగ జలాలను రప్పించేందుకు ఇటీవల ఆ శాఖ ఉన్నతాధికారులతో పోరాడి సాధించామన్నారు. నవాబుపేటలో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి వైఎస్సార్‌సిపి నాయకుడు పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి సహకరిస్తున్నారని ఆయన అన్నారు. తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యలు తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి సిజిసి సభ్యుడు నేదురుమల్లి పద్మనాభరెడ్డి, నాయకులు నేదురుమల్లి ఉదయశేఖరరెడ్డి, పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ రాజ్‌గోపాల్, ఎంపిటిసి సభ్యుడు కదూరు భాస్కర్, షేక్ రియాజ్, మధుసూదన్‌రెడ్డి, దుష్యంతయ్యశెట్టి, అజిత్‌రెడ్డి, టి.సుబ్బారెడ్డి, వల్లంపర్తి గోపాల్‌రెడ్డి, షేక్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లినీ, జన్మభూమినీ మరువరాదు

**-- జడ్పీ హైస్కూల్ స్వర్ణోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే కాకాణి --**

కన్న తల్లినీ, జన్మభూమిని ఎవరూ మరువరాదని సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 1న ఆయన పొదలకూరు మండలంలోని విరువూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ స్వర్ణోత్సవ సంబరాల్లో కాకాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రతిభాపాటవాలతో చదువుకుని ఉన్నతశిఖరాలను అందుకోవాలన్నారు. సమాజంలో నానాటికీ మానవీయ విలువలు మంట కలిసిపోతున్నాయని ఆయన అంటూ, సమాజంలో పెరిగిపోతున్న అమానుషాలు, అమానవీయతను చూస్తే బాధ కలుగుతుందన్నారు. ఎక్కడ చూసినా స్వార్థం ప్రబలిపోతోందన్నారు. చివరికి దాన ధర్మాలు కూడా కొంతమంది లాభాపేక్షతోనే చేస్తున్నారని, అలా చేసినందువల్ల ప్రయోజనం ఏమీ వుండదన్నారు. అసలు దాతృత్వగుణం అనేది మన రక్తంలో ఇమిడి వుండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన తన విద్యార్థి దశను జ్ఞప్తికి తెచ్చుకుంటూ, తానూ, జడ్పీచైర్మెన్ బొమ్మిరెడ్డి పాఠశాలక్రితం కలిసి చదువుకున్నవారమేనని అన్నారు. జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, జడ్పీ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నామన్నారు. జిల్లాలో పాఠశాలలు, పలు వసతి గృహాల అభివృద్ధికి నిధులు కేటాయించామని, పలుచోట్ల పాఠశాలలకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డితో పాటు డిఇఓ ఆంజనేయులు, డాక్టర్ మాలకొండయ్య, డాక్టర్ అంది పెంచలయ్యలు పాల్గొన్నారు.

సాయంత్రం జరిగిన స్వర్ణోత్సవ సంబరాల్లో స్థానిక ప్రముఖులతో పాటు విరువూరు ఎంపిటిసి సభ్యుడు కొల్లి రాజగోపాల్‌రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ ఆనందమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ సిహెచ్ శ్రీహరి, తహశీల్దార్ వి.కృష్ణారావు, వైఎస్సార్‌సిపి జిల్లా కార్యదర్శి గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దశకంఠాద్రిశర్మ, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీలో చేరిక




నెల్లూరుజిల్లా సంగం మండలం జెండాదిబ్బకు చెందిన పలువురు ఆదివారం భారతీయ జనతాపార్టీలో చేరారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కాకు విజయలక్ష్మి, బుజ్జిరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జెండాదిబ్బకు చెందిన సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ ఆరేటి సుధాకర్, మువ్వా నరశింహారావు తదితరులు బీజేపీలో చేరారు.



# నాడు నిండాయి... నేడు ఎండాయి!

***2004 నుండి 2014 వరకు పదేళ్ల కాలాన్ని చూస్తే జిల్లాలోని సోమశిల, కండ్లేరు రిజర్వాయర్‌లు ఎండిపోయింది లేదు. జిల్లా రైతాంగం పాలిట కల్పతరువులు ఈ రెండు రిజర్వాయర్‌లే.***

నెల్లూరు జిల్లాకే కాదు, చిత్తూరు జిల్లాతో పాటు చెన్నైకు కూడా తాగునీళ్ల అందించేది ఈ రిజర్వాయర్‌ల ద్వారానే! ఈ రెండు రిజర్వాయర్‌ల ఆయకట్టు క్రింద దాదాపు 3లక్షల ఎకరాల దాకా సాగుంది. ఈ పదేళ్లలో ఒకటి, రెండుసార్లు తప్ప మిగతా అన్ని సంవత్సరాలలోనూ రెండు కార్లకు నీళ్లిచ్చి ఉన్నారు. జిల్లాలో పెద్దగా వర్షాలు లేకపోయినా, జిల్లాలో ప్రవహించే పెన్నానదికి అసలు వరద ప్రవాహమే లేకున్నా పదేళ్లుగా ఈ రెండు రిజర్వాయర్‌లను నింపుతున్నది శ్రీశైలం నుండి తెచ్చే కృష్ణ నీళ్లతోనే! గత పదేళ్లలో పెన్నా నదికి పెద్దగా వరదలొచ్చింది లేదు. పెన్నా ప్రవాహాన్ని నమ్ముకుని వుంటే మన జిల్లా రైతుల నోట్లో మట్టే!

2004లో దివంగత నేత వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జిల్లాలోని ఈ రెండు రిజర్వాయర్‌లకు జలకళ వచ్చింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచడంతోపాటు సోమశిల రిజర్వాయర్ సామర్థ్యాన్ని 74 టిఎంసిలకు, కండ్లేరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని 66టిఎంసిలకు పెంచారు. వై.యస్. ఉన్నంతవరకు శ్రీశైలం నుండి విడుదల చేసిన నీటితోనే ఈ రెండు రిజర్వాయర్‌లను నింపుతూ వచ్చారు. వై.యస్. తర్వాత రోశయ్య హయాంలో గాని, కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా వున్నప్పుడు గాని శ్రీశైలం నీళ్లే జిల్లా రైతాంగాన్ని ఆదుకున్నాయి.

గత పదేళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది సోమశిల, కండ్లేరు రిజర్వాయర్‌లలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. 2009తర్వాత ఆ స్థాయిలో నీటిమట్టం పడిపోవడం ఇప్పుడే జరిగింది. సోమశిలలో 19టిఎంసీలు, కండ్లేరులో 13టిఎంసిల నీటి నిల్వలు న్నాయి. ఈ ఏడాది జిల్లాలో వర్షపాతం కూడా 36శాతం తక్కువగా నమోదైంది. కండ్లేరు రిజర్వాయర్‌లో అయితే నీళ్లు లేక ముంపు గ్రామాలు బయటపడుతున్నాయి. ఇది మార్చి నెల. ఎండాకాలంలో దాదాపు నాలుగైదు నెలల పాటు నెల్లూరు, చిత్తూరు జిల్లాలకే కాకుండా చెన్నైకి కూడా ఇక్కడ నుండే తాగునీరు అందించాల్సివుంది. ఇక జిల్లాలో రెండోపంటకు నీరిచ్చే పరిస్థితి లేదని అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. ఈ రెండు రిజర్వాయర్‌లకు జలకళ తప్పిపోవడంతో ఈ ఏడాది పంట పొలాలు వెలవెలబోవాల్సిందే!

# కరెంట్ కటకట

నెల్లూరుజిల్లాలో వేసవికాలం పూర్తి స్థాయిలో ప్రారంభం కాకముందే కరెంటు కష్టాలు మొదలయ్యాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్ కట్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎమర్జన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు నుంచి నాలుగు గంటలు, పట్టణ ప్రాంతాల్లో గంట పాటు కోత విధిస్తున్నారు. కరెంటు కోతల కారణంగా జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయానికి ఏడుగంటల పాటు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా నాలుగు నుంచి ఐదు గంటల పాటు మాత్రమే విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. నగర కార్పొరేషన్ పరిధిలో మరమ్మత్తుల పేరుతో ఆయా ప్రాంతాల్లో గంట నుంచి 2గంటలు అధికార కోత విధిస్తున్నారు.

### రాజధాని పేరుతో...

# సాగుభూములు ధారాదత్తం

రాజధాని పేరుతో ప్రభుత్వం ఏడాదికి మూడు పంటలు పండే సాగుభూములను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం తగదని రైతుకూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. కోటయ్య ధ్వజమెత్తారు. వెంకటగిరిలో ఆదివారం జరిగిన ఆ సంఘం జిల్లా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేతలు నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు, డ్వాక్రా మహిళలకు టిడిపి ప్రభుత్వం షరతుల్లేని రుణ మాఫీ చేయాలని, ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో వున్న సాగునీటి పథకాలను, ప్రాజెక్ట్‌లను పూర్తిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వరి, చెరకు, పొగాకు వంటి పంటలకు మద్దతు ధరను ప్రకటించాలని, సోమశిల–స్వర్ణముఖి కాలువ నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేసి మెట్ట రైతులను ఆదుకోవాలని కోరారు. తొలుత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జె.కిషోర్‌బాబు, జి.సునీత, వి. రవీంద్ర, వివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.


**FORM IV**

(See Rule 8)

Statement about Ownership and other Particulars about News Paper, **Lawyer (Weekly)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Plot No.1&2, MainRoad, Magunta Layout, Nellore - 524 003. |
| 2. Periodicity of its Publication | : | Weekly |
| 3. Printer's Name | : | Thunga Siva Prabhath Reddy |
| Nationality | : | Indian |
| Address | : | Plot No.1&2, MainRoad, Magunta Layout, Nellore - 524 003. |
| 4. Publisher's Name | : | Thunga Siva Prabhath Reddy |
| Nationality | : | Indian |
| Address | : | Plot No.1&2, MainRoad, Magunta Layout, Nellore - 524 003. |
| 5. Editor's Name | : | Thunga Siva Prabhath Reddy |
| Nationality | : | Indian |
| Address | : | Plot No.1&2, MainRoad, Magunta Layout, Nellore - 524 003. |
| 6. Name and Address of individuals who own the News Paper and Partners or share holders holding more than one percent of the total Capital | : | Thunga Siva Prabhath Reddy |
| Nationality | : | Indian |
| Address | : | Plot No.1&2, MainRoad, Magunta Layout, Nellore - 524 003. |


I, Thunga Siva Prabhath Reddy hereby declare that the particulars given above are true to the best of my Knowledge and belief.

(Sd)

01.03.2015 SIVA PRABHATH REDDY.T

# APOLLO SPECIALITY HOSPITALS, NOW IN NELLORE

## Bringing world-class healthcare closer to you



### Inauguration on Sunday, 8th March 2015 at 10:00 am by

## Shri. N. Chandrababu Naidu

**Hon'ble Chief Minister of Andhra Pradesh**




"India is striding ahead and Apollo Speciality Hospitals, Nellore is our contribution to building a healthier India, a brighter India. Apollo's legacy - its unwavering dedication to clinical excellence, a relentless pursuit of cutting edge expertise and its unique brand of empathy - will continue to define our journey ahead."

**- Dr. Prathap C Reddy**
Founder-Chairman, Apollo Hospitals

Apollo Speciality Hospitals, Nellore is a new milestone in our journey of healing that has touched over 42 million lives across 120 countries. The multi-speciality tertiary care hospital promises to take world-class healthcare to Nellore and its neighbouring areas.

The facility, spread over almost 2,00,000 sq.ft., is equipped with the latest in cutting edge technology and staffed with expert doctors & paramedical professionals.

- A 200 bed multi-speciality tertiary care hospital
- Ultra modern laboratory facilities and latest modalities for imaging and diagnostics
- 5 state-of-the-art modular Operation Theatres with laminar airflow, equipped with the latest medical technology, completely aseptic ensuring near zero infection environment
- 24 X 7 fully functional emergency and trauma care that is geared to meet all medical emergencies
- Specially trained patient-care staff who provide tender loving care round-the-clock
- **Offers super-speciality care across over 30 specialities including:** Cardiology, Cardiac Surgery, Critical Care, Diabetology, Endocrinology, Gastroenterology, Laparoscopy, Nephrology, Neurology, Neurosurgery, Obstetrics & Gynaecology, Orthopaedics & Spine Surgery, Paediatrics, Plastic & Cosmetic Surgery, Respiratory Medicine, Rheumatology, Urology and Vascular Surgery

**Apollo Speciality Hospitals**
No: 16 / 111 / 1133, Muttukur Road,
Pinakini Nagar, Nellore - 524004.

For appointments call:
**0861-3337333**

APOLLO HOSPITALS

Follow us on TheApolloHospitals HospitalsApollo apollohospitalsindia www.apollohospitals.com


## 'ప్రభా'తం

రాష్ట్రం పరిస్థితి రానురాను అయోమయంగా కనిపిస్తోంది. భవిష్యత్తంతా అగమ్యగోచరంగా అనిపిస్తోంది. విభజన కష్టాల నుంచి, భారీ నష్టాల నుంచి గట్టెక్కడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న నవ్యాంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందకపోతుండడం రాష్ట్ర ప్రజలందరికీ ఆవేదనను కలిగిస్తోంది. వరుసగా రెండు బడ్జెట్లూ చూశాక... కేంద్రం మన రాష్ట్రానికి గతంలో ఇచ్చిన భరోసాలన్నీ ఏమైపోతున్నాయోనన్న ఆందోళన కలుగుతోంది.. అందులోనూ విభజనాంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాలు, కష్టాలు అన్నీ తమకు తెలుసునని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అండగా వుండి ఆదుకుంటామని ఎన్నికలప్పుడు పదేపదే హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్రప్రభుత్వం, తీరా బడ్జెట్ వచ్చేసరికి, ఆంధ్రప్రదేశ్‌కు నామమాత్రపు కేటాయింపులు జరపడం ఇలాంటి ఆవేదనలకు కారణమవుతోంది. అటు రైల్వే బడ్జెట్‌లోనూ, ఇటు సాధారణ బడ్జెట్‌లోనూ మన రాష్ట్రానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేకపోవడం రాష్ట్ర ప్రజలందరిలోనూ ఆందోళన కలిగించే అంశమైంది.

దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ఈ బడ్జెట్లు ఎంతో సంతోషకరం కావచ్చుగాక.. వాటికవి సంక్షేమ బడ్జెట్లో..సంస్కరణ బడ్జెట్లో అవ్వొచ్చుగాక, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి తెప్పరిల్లి, బుడిబుడి నడకలు వేసేందుకు ప్రయత్నిస్తున్న నవ్యాంధ్రప్రదేశ్‌కు మాత్రం ఇవి నిరాశల బడ్జెట్లేనని చెప్పవచ్చు. కనీసం చెప్పుకోవడానికి రాజధాని కూడా లేక, పరిపాలన అంతా ఎంతో కష్టసాధ్యమైన ఇప్పటి పరిస్థితుల్లో, భారీ లోటు బడ్జెట్‌తో ఏ పనిచేయాలన్నా ఆచితూచి అడుగులు వేసుకోవాల్సిన నేటి స్థితిలో.. కేంద్రంపై పెట్టుకున్న ఆశలు ఇలా నిరాశలుగా మారుతుండడం బాధాకరం. విభజనతో జరిగిన కష్టాలు-నష్టాలన్నిటినీ ఓర్చుకుంటూ, ఉన్న వనరులతోనే ఎలాగో ఉగ్గబట్టి.. ఎంతో నిబ్బరంతో సమస్యల సుడిగుండాలను దాటుకుంటూ ఒక్కొక్క అడుగే ముందుకువేస్తున్న నవ్యాంధ్రప్రదేశ్‌ను ఈ దశలో ఆదుకోవాల్సిన తీరు ఇదేనా?.. అన్నది అందరి ఆవేదన. కష్టాల్లో వున్న రాష్ట్రాన్ని, మిగిలిన రాష్ట్రాలన్నిటికంటే ఎక్కువ మక్కువతో అక్కున చేర్చుకోవాల్సిందిపోయి, రాష్ట్రానికి మరింత ఆర్థిక సాయం అందించి ఆదుకోవాల్సిందిపోయి.. కేవలం మాటలతోనే మభ్యపెట్టే విధానాలు అవలంభించడం అందరికీ మరింత బాధను కలిగిస్తోంది. అందులోనూ దేశవ్యాప్తంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలన్న సదాశయంతో, అంకితభావంతో పనిచేసే మహోన్నత నేత మన ప్రధాని నరేంద్రమోదీ. ఆంధ్రప్రదేశ్‌తో ఆయనకు మంచి అనుబంధమే వుంది. విభజనతో రాష్ట్రం ఎంతగా బాధల పాలైందో ఆయనకు తెలియనిది కాదు. మరోవైపు, కేంద్రంలో కీలకనేతగా వుంటూ జాతీయస్థాయికి ఎదిగిన మరోనేత, మనందరి కష్టాలు ఎరిగిన మన నేత వెంకయ్యనాయుడు ఇక్కడి వారే కావడం మన అదృష్టం. మన రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ఆయన సిద్ధంగానే వుంటారు కూడా. ఇన్ని అదృష్టాలూ బాగానే వున్నా, చివరికి ఏమవుతుందో ఏమో తెలియదు కానీ, విస్తరి వద్దకు వచ్చేసరికి ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం చప్పిడన్నం.. పచ్చడి మెతుకులు మాత్రమే వస్తున్నాయనేది ప్రజల ఆవేదన. ఎందుకిలా జరుగుతోంది అంటే.. అంతా మన దురదృష్టమే ననుకోవాలి. కాకుంటే, పోలవరం జాతీయప్రాజెక్టు విషయంలో గతంలో పార్లమెంట్‌స్థాయిలో జరిగిన చర్చలు ఎంత గంభీరంగా.. ఎంత ఉత్కంఠగా జరిగాయో!.. అందరికీ తెలిసిందే.

పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు నిజంగానే ఒక వరం.. అది సత్వరం రూపుదాల్చాలి. కానీ, ఏదీ?.. బడ్జెట్‌లో కేటాయింపులు గోరంత వున్నప్పుడు, ఇలాంటి కొండంత ప్రాజెక్టుల సత్వర నిర్మాణం ఎలా సాధ్యం?... పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, దాదాపు 16 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని గతంలోఅందరూ నిర్ణయించారు. ఇప్పుడది సుమారు రూ.20 వేల కోట్ల దాకా అవుతుందని అంచనా.. దీనిపై ఇప్పటిదాకా రాష్ట్రం రూ.5700 కోట్లు ఖర్చుచేసింది. ఒప్పందం ప్రకారం 2018 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఏడాదికి కనీసం అయిదువేల కోట్లు వంతున మూడేళ్ళపాటు కేటాయిస్తే తప్ప ఆశించిన ప్రయోజనం నెరవేరదు. కానీ, ఆచరణలోకి వచ్చేసరికి వెనుకడుగులు వేస్తుండడం, కేటాయింపులు నామమాత్రంగానే వుంటుండడం విచారకరం. ఈ జాతీయప్రాజెక్ట్‌కు తొలివిడతగా రూ.250 కోట్లు, తాజా బడ్జెట్‌లో ఇచ్చిన మరో నూరు కోట్లు.. ఏదో ఇవ్వాలి కనుక ఇచ్చినట్లుగా వుంది. ఇక ఈ భారీ నిర్మాణానికి పూర్తిస్థాయి నిధులు వచ్చేదెప్పుడు?.. అది పూర్తయ్యేదెప్పుడు?.. అసలు ఈ నిర్మాణం జరిగేనా?.. చివరికి కలగానే మిగిలేనా?.. అంతా అయోమయమే మిగిలిందిప్పుడు.

### అంతా అగమ్యగోచరమే!



రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో కానీ, ఇటు రాజధాని నిర్మాణంలో కానీ బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావనలు లేకపోవడం ఎంతో బాధాకరం. పోలవరం ప్రాజెక్ట్‌కు భారీగా కావాల్సిన నిధులు కేటాయింపు లేకపోవడం విచారకరం. ఇకపోతే, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక ప్యాకేజీలు అంటుంటారే కానీ, అవి ఎప్పుడో వస్తాయో, ఏ మేరకు వస్తాయో స్పష్టత వుండడం లేదు. అంతా అయోమయమే..అగమ్యగోచరమే!..

అంతేకాదు, మిగతా రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రం కూడా అభివృద్ధి దిశలో పయనించాలంటే కనీసం పదిహేనేళ్ళపాటు ప్రత్యేక హోదా కల్పించాలని, తద్వారా ప్రత్యేక రుణాలు, గ్రాంట్లతో అభివృద్ధికి ఊతమిచ్చినట్లవుతుందని నేతలందరూ చెప్తూనే వున్నారు కానీ, బడ్జెట్ వచ్చేసరికి అలాంటి ఊసే వుండడం లేదు. అటు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో కానీ, ఇటు రాజధాని నిర్మాణంలో కానీ బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావనలు లేకపోవడం ఎంతో బాధాకరం. ఇక ప్రత్యేక నిధులు, ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తామంటారే కానీ, ఎప్పుడో తెలియదు. అంతా అయోమయమే.. అగమ్యగోచరమే. ప్రగతిలో పరుగులు తీసేవారినీ, నడకలే రానివారినీ అందరినీ కలిపి ఒకే గాటన కట్టడం సమంజసమేనా?.. ఆర్థికంగా ఎంతో వెనుకబడిన రాష్ట్రానికి ఇకనైనా కేంద్రం భారీ సాయం చేసి ఆదుకోవాల్సివుంది. అసలే, కష్టాలతో కకావికలంగా వున్నప్పుడు.. ఈ నామమాత్రపు కేటాయింపులు మరింత వేదన కలిగిస్తున్నాయి.

ఇకనైనా కేంద్రం పెద్దమనసుతో ఆలోచించి, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రగతి బాట పయనించేందుకు తగు చేయూతనివ్వాలన్నదే ప్రజల అభ్యర్థన. ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపు విషయంలో కేంద్రం మరింత కరుణ చూపించాలని, తద్వారా రాష్ట్ర భవిష్యత్తు అగమ్యగోచరం కాకుండా కాపాడాలనేదే అందరి విజ్ఞాపన కూడా!..

# ఇసుక అక్రమరవాణా అరికట్టాలి

## - మంత్రి పీతల



జిల్లాలో వున్న వివిధ క్వారీలు, గనులు ద్వారా నిర్దేశించిన రెవెన్యూ ఆదాయ రికవరీ లక్ష్యాలను సాధించడంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి పీతల సుజాత పేర్కొన్నారు.

సోమవారం నెల్లూరు గోల్డన్‌జూబ్లీ హాల్లో గనులు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలోని మైకా, బైరటీస్, సిలికా, ఇసుక క్వారీల ద్వారా ఆదాయ రికవరీలను రాబట్టేందుకు ఆయా పరిధిలోని అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రధానంగా ఇసుకరీచ్‌ల నుండి నిబంధనల మేరకు ఇసుక పంపిణీ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఆయా ఇసుకరీచ్‌ల క్వాలిటీ కనుగుణంగా తగిన రేటును నిర్ణయించి వినియోగదారులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని రీచ్‌ల వద్ద సిసి కెమెరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు.

ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రవేశపెట్టిన 'మార్పు' కార్యక్రమంపై గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ముఖ్యంగా మహిళలకు పూర్తి అవగాహన కల్పించి పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకదృష్టితో చేపడుతున్న స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో వున్న అంగన్‌వాడి కేంద్రాలకు తరచుగా అవసరమైన తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ నెల 8వ తేదీన నెల్లూరులో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.ఎం. ఇంతియాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ టి.వి. శ్రీనివాస్, ఐసిడిఎస్ పి.డి శ్రీమతి విద్యావతి, ఐసిడిఎస్ ఎపిడిలు, గనులశాఖాధికారులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం



నెల్లూరు రీజియన్‌లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గంగాధర్, మెంబర్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ రక్తనిధిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ సెక్రటరి సివిఎన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలు కేవలం బ్యాంక్‌కే పరిమితం కాకుండా సమాజసేవలో భాగంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉద్యోగులు, వారి మిత్రుల సహకారంతో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా॥ ఎస్.సాయినాథ్, చీఫ్ టెక్నాలజిస్ట్ డి.జీవన్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యారత్న స్వామిదాస్

తన సర్వస్వాన్నీ ఆంగ్ల విద్యాబోధనకు అంకితం చేసిన వ్యక్తి డాక్టర్ బి.స్వామిదాస్. నెల్లూరులోని స్వామిదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆదర్శ విద్యాలయంగా, నెల్లూరు జిల్లాకే గర్వకారణంగా నిలిచిందంటే అది కీర్తిశేషులు స్వామిదాస్ చలువే! ఇటీవల ఆయన శతజయంతి ఉత్సవ వార్తను 'లాయర్'లో చదివి సంతోషించాను.

**కాకుటూరి సుబ్రహ్మణ్యం**, కావలి.

## పోరా బోడిలింగయ్యా...

నదిని దాటడానికి సాయపడిన రామలింగయ్యను నదిని దాటిన తర్వాత, పోరా బోడి లింగయ్యా! అన్నాడట నదిని దాటడానికి సాయం పొందిన ఒక పెద్దమనిషి. అలా ఉంది రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ప్యాకేజీలంటూ మభ్యపెట్టి, ఇప్పుడు ప్రత్యేకహోదా వీలుకాదంటున్న వెంకయ్యనాయుడి వ్యవహారం!

**కురుగూరు రంగనాథం**, నెల్లూరు.

## మనమూ మారాలి

బడ్జెట్ వస్తుందంటే మనకేదో ఒరుగుతుందనే ఆశల నుండి జనం బయటపడాలి. ఇన్ని దశాబ్దాల నుండి ఆకర్షణీయ బడ్జెట్లతో పాలకులు దేశాన్ని మోసం చేస్తూ వచ్చారు. ప్రజలకు ఆహారం ఉచితంగా ఇస్తాం అనే సంక్షేమ జాడ్యం పోవాలి. ప్రజలే ఆహారాన్ని కష్టపడి సంపాదించుకోవాలి అనే సంస్కృతి రావాలి. పన్నులను నిజాయితీగా కట్టే స్థాయికి ప్రజలు ఎదగాలి. ఇది చాలాకాలం పడుతుంది. ప్రజలు కూడా ఓపికపట్టి ముందడుగు వేయాలి.

**జి.వల్లి**, నెల్లూరు.

## సింగపూర్ ఎలా కడతాడు?

చంద్రబాబేమో సింగపూర్ రాజధాని కట్టాలంటున్నాడు. కేంద్రం మాత్రం డబ్బులే ఇవ్వడం లేదు. మరి చంద్రబాబు ఎవరి డబ్బులతో సింగపూర్ రాజధాని కడతాడో అర్థం కావడం లేదు. రాజధాని సెస్ అంటూ ప్రజలపై భారం మోపకుంటే మంచిది. చంద్రబాబు రాజధాని వ్యామోహానికి చివరకు బలిపశువులయ్యేది గుంటూరు రైతులే!

**కోనేటి రంగారెడ్డి**, నరసారావుపేట.

# నెల్లూరును పట్టించుకోరా?








***రాజకీయ నాయకులకు మొత్తం మీద ఎన్ని సీట్లు వచ్చాయనేదే కొలమానం కావాలి గాని ఏ జిల్లాలో ఎన్ని సీట్లు వచ్చాయనేది ప్రామాణికం కాకూడదు. ఓట్లు, సీట్ల లెక్కలు ప్రభుత్వం ఏర్పడేంతవరకే! అధికారంలోకి వచ్చాక మంచిపాలన అందించే విషయంలో ఆ ప్రాంతం, ఈ ప్రాంతం, ఆ కులం, ఈ కులం అనే తేడా ఉండకూడదు. ఏ పార్టీకి కూడా ఏ కులం ఓట్లో, ఏ ప్రాంతం ఓట్లో శాశ్వతం కాదు. గతంలో నెల్లూరు జిల్లాలో దాదాపు అన్ని అసెంబ్లీ సీట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చిన దాఖలాలున్నాయి. అలాగే ప్రస్తుతం మా పార్టీకి కంచుకోట అని తెలుగుదేశం నాయకులు భావిస్తున్న కృష్ణాజిల్లాలో గతంలో కాంగ్రెస్‌కు అత్యధిక స్థానాలు వచ్చిన సందర్భాలున్నాయి. కాబట్టి ఓట్లు, సీట్ల లెక్కలకు చేసిన అభివృద్ధే ప్రామాణికమవుతుంది గాని కులం, ప్రాంతం కాదు.***

2014ఎన్నికల్లో నెల్లూరుజిల్లాలో తెలుగుదేశంపార్టీకి సీట్లు తక్కువ వచ్చాయి. అది చంద్రబాబుకు కోపం తెప్పించింది. దాని వల్లనే నెల్లూరుజిల్లా కోసం ఏమీ అడగొద్దని జిల్లా నాయకులకు ఆయన మొదటే చెప్పారనే విషయం వెలుగులోకి వచ్చింది. ఓట్లను బట్టి అభివృద్ధి విషయంలో వైషమ్యాలు చూపడం పాలకులకు ధర్మం కాదు. కేంద్రం మంజూరు చేసిన జాతీయ సంస్థలలో ఒక్క దానిని కూడా నెల్లూరుజిల్లాకు కేటాయించడం లేదు. దీనినిబట్టే అర్థమవుతుంది. ప్రభుత్వం నెల్లూరు పట్ల ఎలాంటి వైఖరితో ఉందనేది. చంద్రబాబు పక్షపాతం చూపినంత మాత్రాన మిగతా జిల్లాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నది లేదు. నెల్లూరుజిల్లా మరీ వెనుక బడిపోయిందీ లేదు. రాష్ట్రం వద్ద నిధులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి.

ఈ జిల్లాకు కొత్త ప్రాజెక్టులు, కొత్త పనులను జనం ఆశించడం లేదు. కనీసం పెండింగ్‌లో వున్న పనులను పూర్తి చేస్తే చాలంటున్నారు. ముఖ్యంగా నెల్లూరు బ్యారేజీ. అలాగే సంగం బ్యారేజీలు అసంపూర్తిగా వున్నాయి. నెల్లూరు బ్యారేజీని పూర్తి చేస్తే నగరానికి తాగునీటి కొరత వుండదు. అలాగే నెల్లూరు రూరల్, ఇందుకూరుపేట, ముత్తుకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం మండలాల్లో వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. సంగం బ్యారేజీ పరిస్థితి కూడా ఇంతే. అలాగే తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్స్ కొన్ని అసంపూర్తిగా వున్నాయి. ఈ కాలువలన్నీ పూర్తయితే జిల్లాలో ఒక్క ఉదయగిరి ప్రాంతానికి మినహా మిగిలిన అన్ని నియోజక వర్గాలలోని ఆయకట్టుకు తెలుగుగంగ నీళ్లు అందించేందుకు మార్గం సుగమం అవుతుంది.

కొడవలూరు మండలం రాచర్లపాడు వద్ద ఇఫ్కో ఫ్యాక్టరీకని వేల ఎకరాల భూమిని సేకరించిపెట్టారు. దివంగత నేత వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఇఫ్కో కిసాన్ సెజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ భూమికి ఇంతవరకు కాంపౌండ్‌వాల్ కట్టారు తప్పితే ఇంతవరకు ఒక్క ప్రాజెక్ట్ కూడా రాలేదు. అటు పరిశ్రమలు రాక ఇటు వ్యవసాయం చేయక ఈ భూమి నిరుపయోగంగా ఉంది. రైతు ప్రయోజనాల కోసమే ఈ సెజ్‌ను ఏర్పాటు చేశారు. కాబట్టి రైతు సంబంధిత అవసరాలకే ఈ భూమిని సద్వినియోగం చేసే దిశగా చంద్రబాబు చొరవ చూపాల్సివుంది. నెల్లూరుజిల్లాకు కొత్తవి మంజూరు చేయకపోయినా పెండింగ్‌లో వున్నవి పూర్తి చేస్తేచాలని చంద్రబాబును జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధి లేకుంటే వలసలే దిక్కు!



- జిల్లాలో అన్ని వ్యాపారాలలోనూ సంక్షోభం
- పనులు లేక పస్తులుంటున్న కార్మికులు

***రాష్ట్ర విభజన ప్రభావం సామాన్య జనంపై కూడా బాగానే పడింది. విభజన తర్వాత పరిస్థితులు ప్రజలను ఆర్థికంగా కుంగదీస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వింత, వికృత విధానాలతో అన్ని రకాల వ్యాపారాలు, వృత్తులు, ఇతర ఉపాధి రంగాలన్నీ ఛిన్నాభిన్నమవుతున్నాయి.***

విభజన తర్వాత నెల్లూరోళ్లు చాలా మంది హైదరాబాద్‌ను వదిలేసొచ్చారు. ఇక్కడే ఏదో ఒక పని చేసుకుని బ్రతుకుదామనుకున్నారు. 1999 నుండి 2014 వరకు దాదాపు పదిహేనేళ్ల పాటు జిల్లాలో ఆర్థిక పురోగతి కనిపించింది. ఎన్డీఏ హయాంలో వచ్చిన నాలుగులైన్ల రహదారి వల్లనైతేనేమీ, 2004లో రాష్ట్ర సీఎంగా వై.యస్. వచ్చాక జిల్లాలో చేపట్టిన పారిశ్రామికాభివృద్ధి వల్లనైతేనేమీ జిల్లాలో గణనీయంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఓ పక్క భూములు ధరలు పెరగడం, ఇంకో పక్క వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం, ఆక్వా పరిశ్రమ బాగుండడం, అదే సమయంలో రియల్ ఎస్టేట్ ఒక ఊపు ఊపడంతో... వీటికి సంబంధమున్న ప్రతి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలన్నట్లుగా జరిగింది.

ఇప్పుడు జిల్లాలో పరిస్థితులు పూర్తిగా తిరగబడ్డాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. నిర్మాణ రంగం సంక్షోభంలో వుంది. కొత్త ప్రభుత్వంలో ఇంత వరకు పారిశ్రామికంగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఎక్కడా రోడ్లు, డ్రైన్లు, వాటర్ ట్యాంకులు, ఇతరత్ర అభివృద్ధి పనులు లేవు. కాబట్టి కార్మికులకు ఏ విధంగానూ ఉపాధి లేదు. ఇక వ్యవసాయం చూసినా అంతంత మాత్రంగానే వుంది. గత ఏడాది వర్షపాతం చాలా తక్కువుగా నమోదైంది. జిల్లాలో రెండో పంట తక్కువ విస్తీర్ణంలోనే వేసారు. రెండో కారు కోతలు కూడా కావచ్చాయి. ఈ కోతలైపోతే ఇక వ్యవసాయ పనులు పెద్దగా వుండవు.

రాబోయేది ఎండాకాలం. నీళ్లకు కరువు. కాబట్టి ఎలాంటి పంటలు సాగు చేసే పరిస్థితి లేదు. జిల్లాలో పనులు లేకపోతుండడంతో ఇక కార్మికులకు వలసలే దిక్కవుతున్నాయి.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు

# అండర్ 'స్టాండింగ్'తో అంతా ప్రశాంతం











***నెల్లూరు నగర పాలక సంస్థ స్థాయీ సంఘానికి ఎన్నికల అవసరం లేకుండా పోయింది. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లే రావడంతో వారి ఎంపిక లాంఛనమే అయ్యింది.***

జిల్లా తెలుగుదేశం అగ్రనాయకులు సమాలోచనలు జరిపి ఎన్నికలతో పనిలేకుండా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చేశారు. ఒక్కో నాయకుడి కోటాలో ఒకరు ఎంపికయ్యేలా చేసుకున్నారు. మొత్తం ఐదు స్థానాలలో ఇద్దరు పురుషులకు ముగ్గురు మహిళలకు అవకాశం కల్పించడం విశేషం. ముగ్గురు మహిళల్లో మిత్రపక్షమైన బీజేపీకి ఒక స్థానం కేటాయించారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ జడ్.శివప్రసాద్, ఎ.బాల కోటేశ్వరరావు, బొల్లినేని శ్రీవిద్య, యరబోలు అపర్ణ, మేకల రజనీలు నామినేషన్లు వేశారు. 5స్థానాలకు 5నామినేషన్లే రావడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నామినేషన్లకు ముందు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో పంచాయితీ పెట్టారు. మొదట 5స్థానాలను తెలుగుదేశం వారికే కేటాయించాలనుకున్నారు. కాని చివర్లో బీజేపీ నాయకులు గట్టిగా పట్టుబట్టడంతో ఆ పార్టీకి ఒకటి వదలాల్సి వచ్చింది. మిగిలిన నాలుగు పదవులలో వర్గాల వారీగా కేటాయించాల్సి వుంది. కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా రంగంలోకి దిగి అన్ని విధాలుగా నష్టపోయిన డాక్టర్ జడ్.శివప్రసాద్‌కు తప్పనిసరిగా స్థానం కల్పించాల్సి వచ్చింది. అలాగే ఆదాల, సోమిరెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడులకు అనుచరులుగా వుండే బొల్లినేని శ్రీవిద్య, మేకల రజనిలను ఎంపిక చేసారు. మేయర్ అజీజ్‌తో పాటు 13మంది వైకాపా కార్పొరేటర్లు తెలుగుదేశంలో చేరారు. వారిలో బాలకోటేశ్వరరావుకు అవకాశం కల్పించారు. వైకాపా నుండి 10మంది మహిళా కార్పొరేటర్లు తెలుగుదేశంలో చేరితే వారిలో ఒకరికి కూడా స్థానం కల్పించకపోవడంపై వారిలో అసంతృప్తి వ్యక్తమైంది. అలాగే తమ అనుచరులకు స్థానం కల్పించలేదని రమేష్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం నుండి కిన్నెర ప్రసాద్, నూనె మల్లిఖార్జునయాదవ్‌లు మాత్రమే సీనియర్ కార్పొరేటర్లు, వారిలో ఒకరికి కూడా స్థానం లభించలేదు.

శ్రీ రంగనాథ పరబ్రహ్మణే నమః
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానము
రంగనాయకులపేట, నెల్లూరు. ఫోన్ : 0861 - 2331156

బ్రహ్మోత్సవ ఆహ్వానం
తేది. 28-02-2015 నుండి
తేది. 10-03-2015 వరకు

| | | | |
|---|---|---|---|
| 06-03-2015 | శుక్రవారం | రాత్రి 7గం॥లకు | కళ్యాణోత్సవం |
| 07-03-2015 | శనివారం | ఉదయం 8.30గం॥లకు | రథోత్సవం |
| 11-03-2015 | బుధవారం | రాత్రి 7గం॥లకు | తెప్పోత్సవం |

అత్యంత వైభవంగా జరుగు పై ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీవారి కృపాకటాక్షములు పొందాలని కోరడమైనది.

వేగూరు రవీంద్రరెడ్డి
సహాయ కమీషనరు మరియు
కార్యనిర్వహణాధికారి

# విశ్వసాయి విద్యార్థినికి ప్రతిభా పురస్కారం




నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో వున్న విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని ఎం.రిషిత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకుంది. గత నెల 27వ తేది రాత్రి తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో ఆ విద్యార్థిని పాల్గొని సిఎం చేతుల మీదుగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆ పురస్కారాన్ని అందుకుంది. అనంతరం, 28న కళాశాలలో ఆ విద్యార్థినికి అభినందన సభ జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు అందరూ రిషితను అభినందించారు.

ఈ సందర్భంగా కళాశాల ఛైర్మెన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్యలో ముందంజలో వుంటూ, ఇలాంటి ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోవడం జిల్లాకు తమ కళాశాలకే కాక, జిల్లాకు కూడా గర్వకారణమన్నారు. ఇంటర్‌మీడియట్ ప్రధమ సంవత్సరంలో, గత ఏడాది ఎం.రిషిత వెయ్యి మార్కులకు గాను 998 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారానికి ఎంపిక కావడం తమకెంతో సంతోషం కలిగిస్తోందన్నారు. ప్రతి విద్యార్థి రిషిత పట్టుదలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రిషితను కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న ఎఎల్ఎల్ లాలసను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మెన్ కృష్ణమోహన్, కళాశాల ప్రిన్సిపల్ జితేంద్ర, శ్రీరాములురెడ్డి, జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నారాయణ
# 'ప్రతిభా' కుసుమాలు


పి.జయచంద్ర


నందా సాహితి


జావేద్ హుస్సేన్


ఐ.నరేంద్ర


జశ్వంత్‌రెడ్డి


పి.వైష్ణవి


ఎ.వత్సల


ఆర్.తనూజ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయిన విద్యార్థులకిస్తున్న అత్యున్నత పురస్కారం 'ప్రతిభ'కు నెల్లూరు నారాయణ విద్యాసంస్థల నుండి ఎంపిసి విభాగం నుంచి పి.జయ చంద్రనాయక్(970), నందా సాహితి(980), షేక్ జావేద్‌హుస్సేన్ (989), కొండూరు హారిక(985), ఇండ్ల నరేంద్ర(989), నాగిరెడ్డి జశ్వంత్‌రెడ్డి(987), పి.వైష్ణవి(987), అనుబోలు వత్సల(984), రామిశెట్టి తనూజ(984) 9మంది, బైపిసి విభాగం నుంచి వెంకట సుప్రజాబాయి సపావత్(969), మోపూరు క్యాతికీర్తన(987), బాలిబోయిన శరత్‌చంద్ర(984), నాగెళ్ల గ్రీష్మీచౌదరి(986), పాశం శేతుశ్రీ(984) 5మంది ఎంపికైనట్లు సంస్థ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.


సుప్రజాబాయి


ఎం.కీర్తన


బి.శరత్‌చంద్ర


ఎన్.గ్రీష్మీచౌదరి


పి.శేతుశ్రీ

# వేదవ్యాసలో 'సైన్స్ వర్క్‌షాప్'




నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని వేదవ్యాస స్కూల్లో గత నెల 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివిరామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'సింటిలేటింగ్ సైన్స్ వర్క్‌షాపు'ను ప్రారంభించారు. ఈ వర్క్‌షాపులో "నిత్యజీవితంలో సైన్స్ ప్రాధాన్యత" అనే అంశాన్ని ప్రధానంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎ.పి.బాలాజీ మాట్లాడుతూ 1928లో ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త సివిరామన్ భౌతికశాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని, సివిరామన్‌తో పాటు మరో 7మంది నోబుల్ బహుమతి పొందారని తెలిపారు. ఈ వర్క్‌షాపులో విద్యార్థులు 250 వర్కింగ్ మోడల్స్‌ను, 150 నమూనాలను, 100 వాల్‌పోస్టర్స్‌ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎ.పి.వేదగిరి సివిరామన్ సైన్స్‌క్లబ్ మెంబర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# ఫర్వాలేదనిపించే బడ్జెట్



కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అంత సూపర్ గాను, అంత తీసేసే విధంగానూ లేదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు వి.చంద్రమౌళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్యబీమా, డిజిటల్ ఇండియాలో మొదటి లబ్ధిదారుగా ఆంధ్రప్రదేశ్‌కు స్థానం కల్పించడం పట్ల హర్షం ప్రకటించారు. విభజన హామీలు అమలు చేయకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

# నెల్లూరు కబుర్లు

## బాబు పర్యటనకు సన్నాహాలు



ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరుకు వస్తున్న నేపథ్యంలో జిల్లా తెలుగుదేశం నాయకులు భారీ స్వాగత సన్నాహాలు చేశారు. చంద్రబాబు రేణిగుంట నుండి హెలికాప్టర్‌లో ఉదయం 11గంటలకు నెల్లూరుకు చేరుకుంటారు. అక్కడ నుండి నేరుగా నెల్లూరు ముత్తుకూరురోడ్డులో అంతర్జాతీయ వైద్యప్రమాణాలతో అత్యంత ఆధునికంగా నిర్మించిన అపోలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. కనుపర్తిపాడులోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగే మహిళా సదస్సులో పాల్గొంటారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాలలో జరిగే మరో కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత రేణిగుంటకు బయలుదేరి వెళతారు. చంద్రబాబు పర్యటన జయప్రదం చేసేందుకు నాయకులు, అధికారులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు.

# వైభవంగా రంగడి బ్రహ్మోత్సవాలు



నెల్లూరు, రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పిగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో గత నెల 28 నుంచి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. ఈనెల 10వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఫిబ్రవరి 28వ తేదీ ఆలయ ప్రధానార్చకులు కిడాంబి జగన్నాధాచార్యులు, నిషింద సుదర్శనాచార్యులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథునికి అంకురార్పణతో విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. 1వ తేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి శేషవాహనం, 2వ తేదీ ఉదయం సూర్యప్రభ, రాత్రి హంసవాహనం, 3వ తేదీ ఉదయం సింహవాహనం, రాత్రి చంద్రప్రభ అలంకారం, 4వ తేదీ ఉదయం పల్లకిసేవ, రాత్రి హనుమంతసేవ, 5వ తేదీ ఉదయం మోహనీ అలంకారం, రాత్రి బంగారు గరుడసేవ, 6వ తేదీ ఉదయం పూలంగి సేవ, రాత్రి కల్యాణోత్సవం వైభవంగా జరిగాయి. భక్తులు విశేషంగా పాల్గొని శ్రీవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 7వ తేదీ ఉదయం రథోత్సవం, రాత్రి పొన్నవాహనసేవ, 8వ తేదీ రాత్రి అశ్వవాహనసేవ, 9వ తేదీ ముసుగుల సేవ, ప్రణయకలహ మహోత్సవం, చక్రస్నానం, రాత్రి పుణ్యకోటి విమానం, 10వతేదీ పుష్పయాగం, రాత్రి ధ్వజావరోహనం, 11వ తేదీ ఉదయం పూలంగిసేవ, రాత్రి తెప్పోత్సవం జరుగుతాయి. సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి వేగూరు రవీంద్రరెడ్డి ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

# జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి కొత్త కమిటి



నెల్లూరు జర్నలిస్టు మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి ఈ నెల 1వ తేదీన నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 12డైరెక్టర్ల పదవులకు గాను రెండు ప్యానల్స్ పోటీ పడ్డాయి. మొత్తం 195మంది ఓటర్లకు గాను 192మంది జర్నలిస్టులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అదేరోజు మధ్యాహ్నం కౌంటింగ్ జరిపారు. కలంబలం ప్యానెల్ నుండి పోటీ చేసిన 12మందిలో 9మంది విజయం సాధించారు. అలాగే మరో ప్యానెల్ నుండి ముగ్గురు ఎంపికయ్యారు. జి.జయరాజ్(128), కె.హరిబాబు(124), ఆర్.సునీల్‌కుమార్(124), వి.వెంకటేశ్వర్లు(115), సర్వేపల్లి కోటేశ్వరరావు(109), ఎల్.శ్రీధర్(108), ఎస్.డి.జాకీర్(107), డి.సురేష్(103), కె.గోపీనాథ్(96), బి.రాజన్(95), ఎ.మల్లిఖార్జునరావు(93), ఎస్.డి.కె.షఫీఅహ్మద్(90)లు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

వీరిలో సొసైటీకి అధ్యక్షుడిగా ఆర్.జయరాజ్‌ను, ఉపాధ్యక్షుడిగా కె.గోపీనాథ్‌ను, కార్యదర్శిగా ఆర్.సునీల్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.



# గుర్తుకొచ్చిన పాతరోజులు

నెల్లూరు, మూలాపేటలోని సిఎవిఎం హైస్కూల్ 1988బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల 2వ సమ్మేళనం ఆదివారం హోటల్ అతిథి గ్రాండ్ సమావేశమందిరంలో జరిగింది. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన 145మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 6గంటల దాకా ఈ సమ్మేళనం జరుగగా, వచ్చిన వాళ్లంతా తమ పాతరోజులను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం వీళ్లంతా ఒక సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. ఆర్.శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్) ఆధ్వర్యంలో దయాకర్, మల్లి, వై.చంద్రశేఖర్, డి.సురేష్, వసంత, షాజహాన్, కోటేష్, టి.వి.సుధీర్, రంగనాథ్, పి.మల్లి, జితేంద్ర, యన్.శ్రీను, మునికిరణ్, కృపాకర్‌లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# 'ప్రతిజ్ఞాపాలనము' కళాకారులకు పురస్కారం



పెళ్లూరు పట్టాభిరామిరెడ్డి స్మారక ఛారిటబుల్ ట్రస్ట్ ఏడవ వార్షికోత్సవం గత నెల 20 నుండి మూడురోజుల పాటు నెల్లూరు టౌన్‌హాల్లో జరిగింది. ఈ సందర్భంగా 20వ తేదీన ప్రదర్శించిన ప్రతిజ్ఞాపాలనము పౌరాణిక నాటకంలో నటించిన కళాకారులను, సాంకేతిక సిబ్బందిని ఆదివారం వర్ధమానసమాజంలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రమంత్రి నారాయణ ఓయస్‌డి పెంచలరెడ్డి, హంస అవార్డు గ్రహీత పొన్నాల రామసుబ్బారెడ్డి, వల్లకవి వేంకట సుబ్బారావు, మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి, పెళ్ళూరు సుధాకర్‌రెడ్డి పాల్గొని నటినటులకు, సాంకేతిక వర్గానికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పెంచలరెడ్డి మాట్లాడుతూ కనుమరుగవుతున్న పౌరాణిక నాటకాలను బతికించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కురుక్షేత్ర సంగ్రామం నుంచి ప్రతిజ్ఞాపాలనము నాటకాన్ని రచించిన మధురకవి బిరుదవోలు రామిరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.రాఘవ, హార్మోనిస్టు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# హైందవి - బాలానందర్‌రెడ్డి
# రిసెప్షన్ వేడుక






నెల్లూరుగ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి - శ్రీమతి సుజితల కుమార్తె **హైందవి - బాలానంద్‌రెడ్డి** (దేవిరెడ్డి మల్లిఖార్జునరెడ్డి - శ్రీమతి రాజేశ్వరిల కుమారుడు)ల కల్యాణం ఫిబ్రవరి 27వ తేదీ కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగగా, రిసెప్షన్ వేడుకలు మార్చి 1వ తేదీ ధనలక్ష్మీపురంలోని కెజికె కల్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పి.నారాయణ, ఒంగోలు పార్లమెంటు సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, తిరుపతి పార్లమెంటుసభ్యులు వరప్రసాద్, జగన్ సోదరుడు వై.యస్.అనీల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పి.అనిల్‌కుమార్‌యాదవ్, కాకాణి గోవర్ధన్ రెడ్డి, పాశం సునీల్‌కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, జిల్లా ఎస్పీ సెంథిల్‌కుమార్, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాగుంట పార్వతమ్మ, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, మంత్రి ఓఎస్‌డి సి. హెచ్. పెంచలరెడ్డి తదితరులు పాల్గొని దంపతులను దీవించారు.







## అడిగింది పోర్ట్సు
# ఇచ్చింది స్పోర్ట్సు
### శాప్ ఎండిగా జి.రేఖారాణి



జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ ఇటీవలే బదిలీ అయిన జి.రేఖారాణిని ప్రభుత్వం శాప్ యం.డిగా నియమించింది. జిల్లా నుండి ఆమె బదిలీ అర్ధాంతరంగా జరిగింది. జనవరిలో బదిలీ చేసినా మొన్నటివరకు పోస్టింగ్ ఇవ్వకుండా ఖాళీగా పెట్టారు. అయితే ఆమె రాష్ట్రంలో వున్న పోర్టులపై అజమాయిషీ కోసం పోర్టు డైరక్టర్ పోస్టు కోసం తీవ్రంగా ప్రయత్నించింది. కాని ప్రభుత్వం ఆమెకు మాత్రం స్పోర్ట్స్ డ్యూటీ వేసింది. 2019లో నెల్లూరుజిల్లాలోనే జాతీయ క్రీడలు జరుగనున్నాయి. నెల్లూరు-పొదలకూరు మధ్య క్రీడా గ్రామం ఏర్పాటుకు భూములు కేటాయించి ఉన్నారు. జిల్లాలో ఈ పనులన్నీ కూడా ఆమే చూసుకోవాల్సి ఉంటుంది. అలాగే జిల్లాకు వచ్చినప్పుడల్లా తాను ఎంతో ఇష్టపడి మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ చేత దత్తత చేయించిన పి.ఆర్.కండ్రిగ గ్రామంలో అభివృద్ధి పనులను కూడా చూసుకుంటుండొచ్చు.

### పోలీసు అధికారుల సంఘం
# ఉపాధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

జిల్లా పోలీసు అధికారుల సంఘం ఉపాధ్యక్షులుగా జి.వేణు, కె.శ్రీనివాస రావుతో పాటు, కార్యదర్శిగా జగన్‌మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు తెలిపారు. ఆయా స్థానాల్లో వున్న వారు బదిలీ కావడంతో, కొత్తగా వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైనవారికి జిల్లా ఎస్పీ సెంథిల్ కుమార్, ఎఎస్పీ రెడ్డి గంగాధర్ తదితర అధికారులు అభినందనలు తెలియజేశారు.

# కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులకు మానసికవత్తిడి

**- ఎన్.బాబుజాకబ్**



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న మోపూరు పెంచలయ్య

కార్పొరేట్ కాలేజీల్లో ఎక్కువమంది విద్యార్థులు మానసిక వత్తిడితో మానసిక రోగులుగా మారుతున్నారని జిల్లా వృత్తి విద్యాకోర్సుల అధికారి ఎన్.బాబుజాకబ్ అన్నారు.

బుధవారం నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కమిటి కృషితో కోటిరూపాయలతో నూతన భవనాన్ని చక్కటి ప్రశాంత వాతావరణంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. కెవిసి కళాశాల ప్రిన్సిపల్ కె.విజయరాజ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సౌత్‌మోపూరు ప్రభుత్వకళాశాల వంద శాతం రిజల్ట్ సాధిస్తుందన్నారు. శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల డైరెక్టర్ పి.సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కళాశాల అభివృద్ధి కమిటి ఛైర్మెన్ మోపూరు పెంచలయ్య మాట్లాడుతూ తమ కళాశాల జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా రిజల్ట్స్ వస్తున్నాయని, ఈ యేడాది తప్పకుండా రాష్ట్ర ర్యాంకు సాధిస్తుందన్నారు. ఈ కళాశాల నుంచి 5మంది మెడిసిన్, 5మంది ఇంజనీరింగ్‌కు మంచి ర్యాంకులు సాధిస్తారని తెలిపారు.


ఈ కార్యక్రమంలో పముజుల దశరథరామయ్య, కళాశాల ప్రిన్సిపల్ మాల్యాద్రిచౌదరి, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు యం.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలలో, సాంస్కృతిక పోటీలలో, వ్యాసరచనపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.



# శ్రీసిటీలో ఉన్నతాధికారులు

జాతీయ రహదారి ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఎఐ) ఉన్నతాధికారుల బృందం గత నెల 28న శ్రీసిటీని సందర్శించింది. ఢిల్లీలోని ఆ సంస్థ సాంకేతిక సభ్యులు యం.పి.శర్మ, హైదరాబాద్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ జె.సి.రెడ్డి, చెన్నె విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ చిన్నారెడ్డి, ఇతర అధికారుల బృందం తడ - చెన్నై జాతీయ రహదారి విస్తరణ పనులను పర్యవేక్షించటానికై విచ్చేశారు. శ్రీసిటీ నిర్వాహక సంచాలకులు రవీంద్ర సన్నారెడ్డి అతిథులకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీలో ఏర్పరచిన అంతర్జాతీయ స్థాయి మౌళిక వసతుల గురించి, వివిధ పారిశ్రామిక యూనిట్ల గురించి వివరించారు. శ్రీసిటీ సాధించిన ప్రగతి పట్ల అబ్బురపడిన శర్మ, ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ ఏర్పరచిన రహదారులు, ఇతర మౌళిక వసతులు పారిశ్రామిక వినియోగానికి ఎంతో అనువుగా వున్నాయన్నారు. అలాగే, రాష్ట్ర ప్రణాళికా మండలి కార్యదర్శి ఎం.జగదీష్‌బాబు, ముంబాయి ఆదాయ పన్నుశాఖ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఉదయం శ్రీసిటీకి విచ్చేశారు. శ్రీసిటీ డైరక్టర్ డి.సుధాకర్‌రెడ్డి వారికి స్వాగతం పలుకగా, మార్కెటింగ్ మేనేజర్ జి.హరి శ్రీసిటీ గురించి వివరించారు.

# కళ్యాణ వైభవం...!



విశ్రాంత జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.వెంకటరత్నం - విజయలక్ష్మిల కుమారుడు **వెంకట రవికిరణ్-రమ్య** (పగడాల శ్రీనివాసరావు - హేమలతల కుమార్తె)ల కల్యాణం ఫిబ్రవరి 27వ తేదీ నెల్లూరులోని అచ్యుత సుబ్రహ్మణ్యం కల్యాణ మండపంలో జరిగింది. కొత్తజంటకు 'లాయర్' శుభాభినందనలు.



పాలూరు సురేష్‌కుమార్ - శకుంతల కుమార్తె **అంజన - అనుదీప్** (బొప్పూరు ప్రసాద్ - విజయలక్ష్మిల కుమారుడు)ల వివాహం మార్చి 1వ తేదీ నెల్లూరులోని అనిల్ గార్డెన్స్ నందు జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.

## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మహాయజ్ఞం



కె.రోశయ్యకు మహాయజ్ఞం ఆహ్వాన పత్రికను అందిస్తున్న శ్రీకాళహస్తి ఆర్యవైశ్య సంఘం

లోకకళ్యాణార్థం చేయ తలపెట్టిన 102 హోమ గుండాలు, 102 వాసవి కలశస్థాపనతో అమ్మవారికి మూలమంత్రంతో జరగనున్న వాసవి మహాయజ్ఞం పనులు పూర్తి కావస్తున్నవి.

### శ్రీకాళహస్తి న్యూస్

చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, ఆర్యవైశ్యం సంఘం తరపున ఈనెల 10వతేది నుంచి 12 తేదీ వరకు మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు తబ్జుల ఆనంద్‌రాజ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘాధ్యక్షులు పి.చంద్రగుప్తాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో 10వ తేదీ తమిళనాడు గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, 11న శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించే కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు టి.జి.వెంకటేష్, 12న రవాణా శాఖ మంత్రి సిద్ధారాఘవరావులు విశిష్ఠ అతిథిలుగా హాజరౌతున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో హోమాలు లోకకల్యాణార్థం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఇలాంటి యజ్ఞం చేపట్టలేదన్నారు. కాబట్టి మహాయజ్ఞం అని నామకరణం చేసినట్లు వివరించారు. ఈనెల 9న ఉదయం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వర దేవస్థానంలో విఘ్నేశ్వర ప్రార్థన, దేవాతనుజ్ఞ, దీపారాధన అనంతరం ఉత్సవ విగ్రహాల్ని పుష్పాలంకారాలతో ఊరేగింపుగా పల్లకిలో అమ్మవారిని దేవస్థానం నుంచి యాగశాలకు ప్రవేశం కల్పించుటకు కార్యక్రమాల్ని రుత్వికులు నిర్ధారించినట్లు తెలిపారు. 10వ తేది విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, సోమపూజ, సూర్యపూజ, యాగేశ్వర పూజ. యామాన సంకల్పం, యాజమాన రక్షాబంధనం, 102 కలశ స్థాపన, వేదికార్చన, అగ్ని ప్రతిష్ఠ, వాసవి అష్టోత్తర శతనామ హోమం, వాసవి మూలమంత్ర హోమం, ద్రవ్యాహుతి, పూర్ణాహుతి, మంత్రపుష్పం, చతుర్వేదం, స్వస్తి, దీపారాధన, ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే 11న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ యాగానికి సంబంధించి గీత కర్మయోగం 16వ శ్లోకంలో మనము ఈ ప్రపంచంలో అనుభవించే భోగభాగ్యములు ఏ దేవతల నుంచి మనకు సంప్రాప్తమయ్యాయో దాని కోసం మనం ఆ దేవతలకు తెలియజేసే కృతజ్ఞతయే మహాయజ్ఞమని వివరించారు. 102 హోమగుండాలతో, 102 మంది వైశ్య దంపతులతో చేయిస్తే అది ద్వుత్తర శతి (102) వాసవి మహాయజ్ఞం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు రాజసూర్యనారాయణ,, పోలేటి రాజ, వేముల వెంకటేశ్వర్లు, పైడా బాలాజీ, సాతులూరు జోగిందర్ గుప్తా, పెట్టి రాజాలు హాజరయ్యారు.

## ముత్యాలమ్మ జాతరకు
# విస్తృత ఏర్పాట్లు



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో రవీందర్

### గూడూరు డివిజన్ వార్తలు

చిల్లకూరు మండలం, తూర్పుకనుపూరులో ఈ నెల 17 నుంచి నాలుగురోజుల పాటు నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో రవీందర్ సూచించారు. ఇటీవల ఆయన తూర్పుకనుపూరులో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా విస్తృతంగా ఏర్పాట్లను చేయాలన్నారు. భక్తులకు జాతరలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని చెప్పారు. జాతర జరిగే నాలుగురోజులు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండే విధంగా చూడాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. గూడూరు, కోట నుంచి తూర్పుకనుపూరు వెళ్లే మార్గాల్లో దెబ్బతిన్న రోడ్లను తాత్కాలిక మరమ్మతులు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. జాతరలో మద్యం విక్రయాలు జరగకుండా చూడాలన్నారు. భక్తులు అధికసంఖ్యలో అమ్మవారి దర్శనం కోసం వచ్చే అవకాశాలున్న దృష్ట్యా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వాకాడు తదితర ప్రాంతాల నుంచి 150బస్సులు భక్తుల సౌకర్యార్థం నడుపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు, కోట తహశీల్దార్లు శ్రీకాంత్ కేదార్‌నాథ్, లీలారాణి, ఎంపిడివో చిరంజీవి, గ్రామీణ సిఐ శ్రీనివాసులురెడ్డి, డిస్కం డిఇ ఇస్మాయిల్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వరిదిరెడ్డి రామమోహన్‌రెడ్డి, ఈవో జనార్ధన్‌రెడ్డి, ఎస్ఐ దశరధరామారావు, సర్పంచి సింహాద్రి సత్యనారాయణశెట్టి, ఆర్‌డబ్ల్యుఎస్ పిఆర్, డిస్కం ఏఇలు, ఆలయ సిబ్బంది సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో...
# మహాకుంభాభిషేక ఉత్సవాలు



హోమ పూజలు చేస్తున్న వేదపండితులు

గూడూరు పట్టణంలోని హైస్కూల్‌రోడ్డులో నూతనంగా నిర్మించిన రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠ మహాకుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మహాగణపతి, గోమాత, ధనలక్ష్మి పూజలు, మహా గణపతి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ హోమం చేశారు. మహిళా భక్తులు గోపూజ చేశారు. 5వ తేదీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అమ్మవారి గ్రామోత్సవం, తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# దర్జీల సమస్యలు పరిష్కరిస్తా
## - ఎమ్మెల్యే పాశం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్

దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు సాయం చేస్తామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎన్జీవో హోంలో గత నెల 28న దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకొని ది గూడూరు టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టైలర్స్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెడీమేడ్ వస్త్రదుకాణాలతో జీవనం కష్టమవుతోందని, ఇంటి నివేశ స్థలాలను ఇప్పించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి నివేశ స్థలంతో పాటు కాలనీ ఇళ్లు మంజూరుకు తమవంతు సాయమందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కరుణాకర్, కైలాస్, ఖాదర్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి సేవాసమితి ఆధ్వర్యంలో
# వసతిగృహ విద్యార్థినులకు విద్యాసామాగ్రి

గూడూరు రెండో పట్టణంలోని జానకిరాంపేట వద్దగల ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో ఆశ్రయం పొందుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు దాతల సహకారంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 28న విద్యాసామాగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు బాలరాజు, బాలకృష్ణంరాజు, చంద్రమోహన్‌రాజు, వివేక్‌రాజు, గోవిందరాజు, కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, లక్ష్మి, రెండోపట్టణ ఎస్ఐ నారాయణరెడ్డి, ఆయా వసతిగృహాల వార్డన్లు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన
# రైల్వే డీఆర్ఎం

గూడూరు రైల్వేస్టేషన్‌ను దక్షిణమధ్య రైల్వే డీఆర్ఎం అశోక్‌కుమార్ ఇటీవల పరిశీలించారు. కృష్ణపట్నం పోర్టుకు వెళ్లేందుకు విల్లీపురం ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రత్యేక భోగీలో వచ్చారు. అనంతరం గూడూరు రైల్వేస్టేషన్‌లో దిగి ప్లాట్‌ఫారాలను పరిశీలించారు. అక్కడనుంచి ప్రత్యేకరైల్లో కృష్ణపట్నం పోర్టుకు బయలుదేరారు. ఆయన వెంట రైల్వే అధికారులున్నారు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

తేది. 06.03.2015 నుండి
తేది. 12.03.2015 వరకు

ఈ వారం మీనంలో కుజ కేతు శుక్రులు, కర్కాటకంలో గురువు, సింహ కన్య తుల వృశ్చిక రాశులలో చంద్రుడు, కన్యలో రాహువు, వృశ్చికంలో శని, మకరంలో బుధుడు, 9తేది నుండి కుంభంలో బుధుడు, కుంభంలో రవి సంచరిస్తారు.

## మేషం
అశ్వని, భరణి, కృతిక 1 పాదము

కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. సోదర సోదరీ వర్గానికి అభివృద్ధి ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులు కొంతవరకు సర్దుబాటు చేస్తారు. అనుకున్న పనులు నిదానంగా జరుగుతూ టెన్షన్ పెడుతుంటాయి. వివాహ ప్రయత్నాలు చేసేవారికి అనుకూలత, ఉన్నత విద్యావకాశాలు విద్యార్థులకు ఉన్నది. షేర్లు పెట్టుబడుల మీద లాభాలుంటాయి.

## వృషభం
కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

దూరప్రాంత ఆత్మీయులను బంధువులను కలుసుకుంటారు. ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ కాగలవు. వ్యాపారవృద్ధికి పథకాలు ప్రణాళికలతో ముందుకు సాగుతారు. వృత్తి జీవనంలో వ్యాపకం పెరిగి ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. రావలసిన బాకీలు నిలబడి పోయి, ఇవ్వవలసిన బాకీల వత్తిడి పెరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత బాగుంది.

## మిథునం
మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ప్రభుత్వ అనుమతులు, ఋణాలు ఆలస్యం కాగలవు. ఉద్యోగావకాశాలు బాగుంటాయి. శుభకార్యాలు నిర్ణయం కావడం, ఇతరుల పనుల మీద ప్రయాణాలుంటాయి. ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. వృత్తి వ్యాపారాలలో రాబడి పెరుగుతుంది. కొత్త పెట్టుబడులకు, నూతన వ్యాపారాలకు అవకాశాలు బాగుంటాయి. చిన్న చిన్న ఆటంకాలు కలిగినా అనుకున్న పనులు నెరవేరగలవు.

## కర్కాటకం
పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

సోదరులకు ఒక విషయంలో మంచి జరుగుతుంది. బంధుమిత్రులతో భేదాభిప్రాయాలు ఏర్పడవచ్చును. రావలసిన బాకీలు నిలబడిపోగా, కొంత ఆర్థిక ఒత్తిడి పెరగవచ్చును. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. వ్యాపారవృద్ధికి చేసిన కృషికి తగిన ఫలితం ఉండకపోవచ్చును. ఉద్యోగార్థుల యొక్క కొత్త ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత ఉండవచ్చును.

## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత బాగుంటుంది. విలువైన వస్తువులను సమకూర్చుకొంటారు. కమిటీలు, సమావేశాలలో మీ మాటకు విలువ ఉంటుంది. వృత్తి వ్యాపారాలు ఆశావహంగా ఉండి ఆదాయం బాగుంటుంది. క్రయవిక్రయాలు లాభసాటిగా ఉంటాయి. ప్రభుత్వం నుండి సహాయం, అనుమతులు లభించవచ్చును. అనవసర వ్యవహారాలలో హామీలు పనికిరావు.

## కన్య
ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వ్యవసాయదారులకు ఆర్థిక ఇబ్బందులు తప్పవు. గృహ వస్తు వాహన రిపేర్లుంటాయి. కాంట్రాక్టర్లకు, పరిశ్రమల యజమానులకు వర్కర్లతో సమస్యలుంటాయి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. వృత్తి జీవనం కలవారు స్వల్పంగా ఇబ్బందులు పడతారు. ఇతరుల మీద బాధ్యతలు పెట్టి ఆధారపడకుండా మీ పనులు మీరే చేయడం మంచిది.

## తుల
చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

స్థిరాస్తుల క్రయవిక్రయాలు జరుగవచ్చును. అవసరాలకు ఋణాలు చేయడం, అప్పుల వత్తిడి ఉంటుంది. అనుకోని ఖర్చుల తాకిడి పెరిగి ఆదాయ వ్యయాలలో తేడా వస్తుంది. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు అభివృద్ధి బాగుండి రాబడి ఉంటుంది. సరైన నిర్ణయాలు జరగక టెన్షన్ పడుతుంటారు. ఆస్థి, స్థల వివాదాలుండవచ్చును.

## వృశ్చికం
విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

శ్వాసకోశ రుగ్మతులు, జననేంద్రి అవయవ సమస్యలుండగలవు. గృహ వస్తు వాహన రిపేర్లుండి ఖర్చులు పెరుగుతాయి. ఆర్థిక విషయాలలో తొందరపడవద్దు. వృత్తి వ్యాపారాలలో ఆశించిన అభివృద్ధి ఉండదు. ఆదాయం తగ్గుతుంది. కుటుంబ ఖర్చులు, ఇతర అదనపు ఖర్చులు పెరుగుతాయి. వస్తు నష్టం జరుగుతుంది. విలువైన పత్రాలు, డబ్బు జాగ్రత్త పరచుకొనండి.

## ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు జరుగుతాయి. గృహోపకరణాలు విలువైన వస్తువులు సమకూర్చుకొంటారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ అవకాశాలు దొరకగలవు. ఆందోళన కలిగించిన సమస్యలు సానుకూలము కాగలవు. పనులు అనుకూలంగా నెరవేరతాయి. వృత్తి వ్యాపారాలలో ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

## మకరం
ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థిక కుటుంబ రహస్యాలను ఇతరులతో చెప్పకండి. బంధుమిత్రులతో విభేదాలు కలుగవచ్చును. విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులపై నిర్ణయం తీసికొంటారు. వ్యాపార వ్యవహారాలలో ఇబ్బందులుంటాయి. ఆశించిన అభివృద్ధి ఉండక రాబడి తగ్గుతుంది. వృత్తి పరంగా ప్రాపకం బాగుంటుంది. క్రొత్త పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు అవకాశాలు లభిస్తాయి.

## కుంభం
ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

పదవీ, ఆర్థిక అవకాశాలు ప్రయత్న పూర్వకంగా కలిగి వస్తాయి. సొంత వ్యాపారాల మీద శ్రద్ధ అవసరం. హామీలు, మధ్యవర్తిత్వాల వంటి వాటిలో జోక్యం చేసి కొనవద్దు. వాహనాలు నడిపేవారు, కరెంటు యంత్రాల పనులు చేసేవారు జాగ్రత్త పడాలి. ఋణాల వత్తిడి ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు బాగుండి ఆదాయము పెరగవచ్చును. గౌరవప్రతిష్టలు బాగుంటాయి. ఉద్యోగార్థులకు అవకాశాలు దొరకగలవు.

## మీనం
పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

కోర్టు వ్యవహారాలలో అనుకూలత, ఉన్నత విద్యావకాశాలు బాగుంటాయి. ఉద్యోగులకు స్థానమార్పులు, అధికార వర్గంతో సఖ్యత ఉంటుంది. అనుకున్న పనులు ఆశించినంత తొందరగా జరగవు. తొందరపాటు నిర్ణయాలు చేయకండి. రావలసిన బాకీలు కొంత అందుతాయి. ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాలు నిర్ణయం కాగలవు. ఉద్యోగప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది.

### పంచాంగము:

### ముహూర్తములు

- తేది 8 ఆదివారము ఉదయము గంట 8.18 నుండి గంట 9.54లోగా మేష లగ్నమున వివాహ, వ్యాపారము
- తేది 11 బుధవారము రాత్రి గంట 2.40 నుండి గంట 4.46లోగా మకర లగ్నమున గృహప్రవేశ, వివాహములు.

### ఫాల్గుణ బహుళపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 06 | శుక్ర | పాడ్యమి | రా॥ గం.12.56వ॥ |
| తేది. 07 | శని | విదియ | రా॥గం.2.26వ॥ |
| తేది. 08 | ఆది | తదియ | రా॥గం.4.38వ॥ |
| తేది. 09 | సోమ | చతుర్థి | పూర్తిగ |
| తేది. 10 | మంగళ | చతుర్థి | ఉ॥గం.6.48వ॥ |
| తేది. 11 | బుధ | పంచమి | ఉ॥గం.6.32వ॥ |
| తేది. 12 | గురు | షష్ఠి | ఉ॥గం.6.49వ॥ |

# బిజేపీవన్నీ మాయమాటలే!

బిజెపివన్నీ మాయమాటలేనని, దేశంలో యువతకు కోటి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోదీ అధికారంలోకి వచ్చాక, ఆ విషయాన్నే పట్టించుకోవడం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు.

గత నెల 28 నెల్లూరులోని కోటమిట్ట షాదీమంజిల్‌లో సిపిఐ జిల్లా 22వ మహాసభలను నిర్వహించారు. ఈ సభల్లో ముప్పాళ్ళ మాట్లాడుతూ, బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. అవినీతిమయమైన కాంగ్రెస్‌ను, మతవాద బిజెపిని ఎదుర్కొనేందుకు వామపక్షాలతో కూడిన మూడవ కూటమి ఓటమిపాలు కావడంతో దేశంలోని కోట్లాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా, జాబ్ కావాలంటే బాబు రావాలంటూ ప్రచారం చేసుకున్న

**సిపిఐ నాయకుల ధ్వజం**

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని, ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తామని చేసిన వాగ్దానాలన్నీ మర్చిపోయారని అన్నారు. రైల్వే బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులే చేశారని విమర్శించారు. రాష్ట్రంలో సమస్యల సాధనకు సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం.పార్థసారధి, సిపిఐ నాయకులు పి.హరినాథ్‌రెడ్డి, ఎస్‌కె కరిముల్లా, అమర్‌నాథ్, వై.శ్రీనివాసులు, ఆంజనేయులు, శిఖరం నరహరి, పి.బాలకృష్ణ, ఎం. విజయమ్మ, బి. వెంకటేశ్వర్లు, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను విస్మరించారు

**మాజీఎమ్మెల్యే వివేకా**



బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వారి ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబునాయుడు బీసీలను పూర్తిగా విస్మరించారని మాజీఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి విమర్శించారు. నెల్లూరు విఆర్‌సి సెంటర్లో బిసి మహిళా సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పెరుమాళ్ల పద్మజా యాదవ్ 36గంటల నిరాహారదీక్షను ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా వివేకా మాట్లాడుతూ బిసి వసతిగృహాలను నిర్వీర్యం చేసారని, చేనేత కార్మికుల పొట్ట కొట్టారని, బీసీలకు రావాల్సిన నిధులకు గండికొట్టారని ధ్వజమెత్తారు. బిసి ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ద్రోణాదుల వెంకట్రావు మాట్లాడుతూ బిసి మహిళాబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. బిసి సంక్షేమ సంఘ నగర అధ్యక్షుడు శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం బిసిల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కొడవలూరు ధనుంజయ రెడ్డి, నాయకులు చెంచలబాబుయాదవ్, ఆనం రంగ మయూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా చూడాలి

**- అధికారులకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సూచన -**



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని, ప్రజలకు ఎలాంటి నీటిఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంవైఆర్ కృష్ణారావు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. గత నెల 28న హైదరాబాద్ నుంచి ఇక్కడ జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ రహదారులు, స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు తదితర అంశాలపై సమీక్షించారు. ఇసుక రీచ్‌లు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకి, జిల్లా ఎస్పీ సెంథిల్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, రత్నమ్మ ఛారిటబుల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గత నెల 28న నెల్లూరులోని కెఎసి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బి.భవాని నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు అవగాహన లోపం వల్ల సెల్‌ఫోన్ మాట్లాడుతూ మరోపక్క డ్రైవింగ్ చేస్తూ తాము ప్రమాదానికి గురౌతూ ఇతరులను కూడా ప్రమాదానికి గురిచేస్తున్నారని తెలిపారు. యస్.వి.ఆర్ స్కూల్ కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రయాణీకుడు అతివేగంతో ప్రయాణించి తమ నిండు ప్రాణాలను బలితీసుకుని, కుటుంబాన్ని అనాథల్ని చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కె.ఎ.సి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ముదిగొండ శ్రీనివాసులు, సంస్థ ఉపాధ్యక్షుడు రవి గోగులపల్లి, రాచపాళెం రఘువంశీ, ఓ.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ వైభవం...!



బెంగుళూరు వాస్తవ్యులు కనుమూరు అశోక్‌కుమార్‌రెడ్డి - ఉషల కుమారుడు **అవినాష్ - శ్రీలక్ష్మి** (ములుమూడి గ్రామ వాస్తవ్యులు కాకు శ్రీనివాసులురెడ్డి - అనితల కుమార్తె)ల వివాహం ఈ నెల 4వ తేదీ నెల్లూరులోని సిపిఆర్ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.



వరిగొండ వాస్తవ్యులు సోమన శ్రీనివాసులరెడ్డి - సుచిత్రల కుమార్తె **సాత్విక - మహేష్‌రెడ్డి** (రేబాల గ్రామ వాస్తవ్యులు మునుమూడి వెంకటేశ్వరరెడ్డి - నీరజల కుమారుడు)ల కల్యాణం ఈ నెల 4వ తేదీ ధనలక్ష్మీపురంలోని కెజికె కల్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. నూతన దంపతులకు 'లాయర్' శుభాశీస్సులు.

# రాజకీయ సెగలు

(మొదటిపేజీ తరువాయి)

గుడ్లురుముతుంటే, మరికొందరు అసలు పచ్చటిపొలాలను నాశనం చేసి రాజధాని కట్టడం ఏంటంటూ ప్రభుత్వంపై సీరియస్ అవుతున్నారు. మేధాపాట్కర్, స్వామి అగ్నివేశ్ వంటి సామాజిక ఉద్యమనేతలు రాజధాని ప్రాంతంలో పర్యటనలకు శ్రీకారంచుడుతూ భూసేకరణ వ్యతిరేక పోరాటాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వైకాపా అధ్యక్షుడు జగన్, జనసేన వ్యవస్థాపకుడు పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌లు రాజధానిలో రాజకీయ సెగలు పుట్టిస్తున్నారు. ఈ నెల 3వ తేదీ ప్రతిపక్షనేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాజధాని ప్రాంతంలో పర్యటించడం ప్రకంపనలు సృష్టించింది. భూసమీకరణ పట్ల రైతుల్లో ప్రభుత్వంపై వున వ్యతిరేకత ఆయన పర్యటనలో స్పష్టంగా కనిపించింది. ఇక పవన్‌కల్యాణ్ కూడా 5వ తేదీ రాజధాని ప్రాంతంలో పర్యటించి రైతులతో మాట్లాడాడు. వారి బాధలు విన్నాడు. ప్రభుత్వం వైఖరిపై ఆయన కూడా ఘాటుగానే స్పందించాడు. బలవంతపు భూసేకరణకు తాను వ్యతిరేకమని చెబుతూనే రాజధానికి 30వేల ఎకరాల భూములు అవసరం లేదని, తన అంచనా ప్రకారం 8వేల ఎకరాలు సరిపోతాయని నిర్మొహమాటంగా చెప్పాడు. పవన్ వైఖరితో చంద్రబాబు నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఓ పక్క జగన్, ఇంకోపక్క పవన్... మధ్యలో విపక్షాలు, ప్రజా సంఘాలు కలసి రాజధాని భూదందాపై పోరాటాన్ని ముమ్మరం చేస్తూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతున్నాయి.

# కలహాల కాపురం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్ట్ వంటి హామీలిచ్చారు. వీటి కోసం ఆరోజు పార్లమెంట్‌లో పోరాడింది కూడా బీజేపీనే! ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉండేది బీజేపీనే! అయితే ఏపికి ఇచ్చిన హామీలను ఆ పార్టీ పట్టించుకోవడం లేదు. 16వేల కోట్లు అంచనా వేసిన పోలవరం ప్రాజెక్ట్‌కు ఈ బడ్జెట్‌లో వందకోట్లు కేటాయించడం చూస్తే అసలు ఆంధ్రప్రదేశ్‌పై కేంద్ర వైఖరి ఏంటో బోధపడదు. విభజన వల్ల నష్టపోయింది ఆంధ్రప్రదేశ్ అని ప్రధాని నరేంద్రమోడీ నుండి అందరికీ తెలుసు. మరి ఏపికి ఎందుకు న్యాయం చేయడంలేదనే ప్రశ్న ఇప్పుడు ప్రతిచోటా వినిపిస్తుంది.

దేశవ్యాప్తంగా బీజేపీని విస్తరించాలనేది ఆ పార్టీ భవిష్యత్ వ్యూహరచన. ఇప్పటికే జమ్మూ-కాశ్మీర్, హర్యానా వంటి వూహించని రాష్ట్రాల్లో పాగా వేశారు. దక్షిణాదిన పార్టీని బలోపేతం చేసే దిశగా కమలనాథులు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే కర్నాటకలో బలంగా వున్నారు. తెలంగాణలోనూ టిఆర్ఎస్‌ను తమలో కలుపుకునే ప్రయత్నాలలో ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తరించడానికి వాళ్లకు అవకాశమొచ్చింది. చంద్రబాబు అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు అత్యవసరంగా ఏం కావాలి అనే వాటిపై దృష్టి పెట్టలేదు. తనకేం కావాలనేదానికే ప్రాధాన్యతనిచ్చాడు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి ఏపి ప్రాజెక్టులు రాబట్టాలి, ఏ ఏ సంస్థలను తీసుకురావాలనేదానిపై దృష్టి పెట్టలేదు. సీఎం అయ్యింది మొదలు ఈరోజుదాకా ఆయన ఎక్కువకాలం సింగపూర్ లాంటి రాజధానిని కట్టాలనే దానిపైనే మనసు పెట్టాడు. అది కూడా రాజధానికి మూడు పంటలు పండే భూములను ఎంచుకున్నాడు. మిగతా జిల్లాల్లో అభివృద్ధిని విస్మరించడం, కేవలం రాజధానినే పట్టుకుని ఊగులాడుతుండడంతో చంద్రబాబుపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత రాసాగింది. దీనిని బీజేపీ నాయకులు గమనించారు. అసలు కేంద్రం నుండి రూపాయి సాయం లేకుంటే చంద్రబాబు ఏ పనీ చేయలేడు. అటు రాజధాని కట్టుకోలేడు, ఇటు రాష్ట్రంలో ఏ పనులూ జరగవు. కాబట్టి ప్రభుత్వంపై ఇంకా వ్యతిరేకత వస్తుంది. చంద్రబాబు డిమాండ్లకు తలొంచి కేంద్రం దండిగా నిధులిచ్చినా నేను సాధించానని చంద్రబాబు చెప్పుకుంటాడేగాని, బీజేపీకి దక్కే ఘనతేమీ లేదు.

కేంద్రం నుండి నిధులిచ్చి చంద్రబాబు కీర్తిని పెంచడమెందుకు? ఆ పనేదో నేరుగా కేంద్రమే చేస్తుంటే, ఆ క్రెడిట్ ఏదో బీజేపీకే వస్తుంది, భవిష్యత్‌లో ఏపిలో బలపడడానికి ఇది ఉపకరిస్తుంది... ఈ ఆలోచనతోనే బీజేపీ జాతీయ నాయకత్వం ఎన్డీఏ నుండి టీడీపీని బయటకు పంపడానికి పొగపెట్టింది. కేంద్రం మొండి చేయి చూపిస్తుండడంతో ఇప్పటికే చంద్రబాబుతో సహా పలువురు టీడీపీ నాయకులు బీజేపీపై విమర్శలు సంధిస్తున్నారు. ఎన్డీఏలో వుంటూ రాష్ట్రానికేం పొడిచారంటూ విపక్షాలు కూడా చంద్రబాబును కాకుల్లా పొడుస్తున్నాయి. ఈ పోట్లు తట్టుకోవడం చంద్రబాబు వల్ల కావడం లేదు. చంద్రబాబు పట్ల బీజేపీ నాయకుల వ్యవహారం పొమ్మనకుండానే పొగపెట్టినట్లుగా వుంది. కేంద్రం రాష్ట్రానికి పైసా కూడా ఇవ్వకుంటే చంద్రబాబు ఇక ఎక్కువకాలం బీజేపీతో కలిసి ఉండలేడు. ఇప్పటికే బీజేపీతో తెగదెంపులు చేసుకుందామని ఆయనపై ఒత్తిళ్లు వస్తున్నాయి. ఎక్కువకాలం ఇక బీజేపీతో ఉండలేడు. బీజేపీ వాళ్లకు కావాల్సింది కూడా ఇదే!

తెలుగుదేశం విడిపోతే బీజేపీ వాళ్లు తమ యాక్షన్‌ప్లాన్ అమలు చేయడానికి సిద్ధంగా వున్నారు. విభజన హామీల అమలును తమ చేతులమీదుగానే జరిపిస్తారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు మొదలు పెడతారు. చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలు నచ్చకే మేం ఆయనకు దూరమయ్యామంటూ రాష్ట్రంలో పాతుకుపోవడానికి అవసరమైన మార్గాలపై దృష్టి పెడతారు. ఈ ప్లాన్‌తో వాళ్లు జగన్‌ను కూడా దగ్గర చేసుకునే అవకాశాలున్నట్లుగా తెలుస్తోంది. బీజేపీ వాళ్లు ఏపికి అన్యాయం చేయాలనుకోవడం లేదుగాని, చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్రానికి అన్యాయం చేయించి, ఆ పాపం ఆయన నెత్తినేసి, తాము న్యాయం చేసామని చెప్పుకోవడం ద్వారా ఏపిలో బలమైన పునాదులు వేసుకోవాలనే పక్కా ప్రణాళిక వారిది.

## ప్రకృతి విలాపం



**అ**డవుల నరికివేతకు
నేలతల్లి కడుపుకోతకు
ప్రకృతి మౌనంగా విలపిస్తోంది
నదుల నీరు అడుగంటిపోయి
తీవ్రమైన ఉష్ణోగ్రతకి
భూమి సెగలు గక్కుతూంటే
ప్రకృతి మౌనంగా విలపిస్తోంది
తరుగుతున్న వనాలను చూసి
పెరుగుతున్న కాలుష్యాన్ని చూసి
కళకళలాడే పచ్చదనాన్ని
జగత్తును కాపాడే పర్యావరణాన్ని
మానవాళి పట్టించుకోక
నిర్లక్ష్యం చేస్తుండడాన్ని చూసి
ప్రకృతి మౌనంగా విలపిస్తోంది
ఇకనైనా..జాతి జాగృతం కావాలి
పర్యావరణాన్ని కాపాడుకోవాలి
పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలి
'స్వచ్ఛ భారత్'ను నిర్మించుకోవాలి

- కాళహస్తి వెంకట శేషగిరిరావు
ఫోన్:9849619628




స్వర్గీయ బొమ్మా వెంకట సుబ్బమ్మ గారు
w/o బొమ్మా నరసారెడ్డి (లేట్)
జననం:24-05-1923 మరణం:24-02-2015

## ఉత్తరక్రియలు

మమతాను రాగాలకు, ఆప్యాయతకు మారు పేరుగా నిలిచి
మా హృదయాలలో చెరగని ముద్రవేసిన మా తల్లి శ్రీమతి బొమ్మా వెంకట సుబ్బమ్మ గారు
తేది 24-02-2015 మంగళవారం నాడు స్వర్గస్తులైనారు.
ఆమె ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

| కుమార్తెలు - అల్లుళ్లు | కుమారులు - కోడళ్లు |
|---|---|
| పార్వతి - మజ్జిగ శ్రీనివాసులురెడ్డి | బొమ్మా శివప్రసాద్‌రెడ్డి - సరళారాణి |
| భారతి(గౌరి) - సడ్డా పోలిరెడ్డి | బొమ్మా శివప్రకాష్‌రెడ్డి - నర్మద |
| | డాక్టర్ బొమ్మా శివప్రతాప్‌రెడ్డి - లలితాదేవి |

మరియు కుటుంబసభ్యులు

ఉత్తరక్రియలు : తేది 12-03-2015 గురువారం నాడు నెల్లూరు బృందావనంలోని
మా స్వగృహము నందు(లలితా ఐ హాస్పిటల్ మిద్దెపైన) జరుగును.
కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది. ఫోన్ : 98851 12396, 94413 86023

గల్పిక

# ఢిల్లీలో అందరూ గజినీలే!

హైదరాబాద్‌లో ఉన్న వాళ్లంతా హైద్రాబాదీలే అని పిలుపునిచ్చిన గొప్ప సమైక్యతా కమ్ జాతీయవాది కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాజ్యమేలుతున్న రాజధాని భాగ్యనగరమది. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ నివాసం. ఆరోజు షూటింగ్‌లేవీ లేకపోవడంతో పవన్ కాస్తా ఎండబడ్డాక లేచాడు. ఆరోజుటి దినపత్రికలు తిరగేయసాగాడు. 'ఆత్మసాక్షి పత్రిక'లో 'రాజధాని కోసం రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కుంటున్న ప్రభుత్వం' వంటి హెడ్డింగ్‌లతో వార్తలు... తెలుగుజ్యోతి పత్రిక చూస్తే... 'రాజధాని కోసం స్వచ్ఛంధంగా భూములిస్తున్న రైతులు' హెడ్డింగ్‌తో వార్త... ఆ రెండు వార్తలకు పొంతనే లేకపోవడంతో పవన్ బుర్ర గోక్కున్నాడు. నాకు కొంచెమే తిక్కుంది... ఈ పత్రికలు నడివేవాళ్లకు ఒళ్లంతా తిక్కున్నట్లుందనుకుని తన సెల్‌ఫోన్ తీసి ఫేస్‌బుక్ ఓపెన్ చేసాడు. ఫేస్‌బుక్‌లో పెంటపాడు నుండి పుల్లయ్య, పత్తిపాడు నుండి సాంబయ్య, అమరావతి నుండి అంకమ్మ... అనే రైతులు తమ ప్రాంతంలో పొలాలను ఫోటోలు తీసిపెట్టి ఉన్నారు. ఈ పచ్చటి పొలాలను రాజధాని పేరుతో నాశనం చేస్తున్నారు... మా తరపున ఈ ప్రభుత్వాన్ని ఇదేం పనయ్యా అని ప్రశ్నించు పవన్... అని వాళ్లు ఫేస్‌బుక్‌లో మెసేజ్‌లు పెట్టారు. ఆ మెసేజ్‌లు చూడగానే పవన్‌కు తిక్కరేగింది. ఓట్లేయించుకుని రైతులకు ద్రోహం చేయడమా? అని మనసులో అనుకుని వెంటనే చంద్రబాబుకు ఫోన్ చేశాడు. బాబు ఫోన్ ఎత్తగానే... చూడండి బాబు గారూ, నాకు కొంచెం తిక్కుంది, దానికో లెక్కుంది... నా సహనాన్ని పరీక్షించొద్దు, ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చండని గద్దించాడు. ఆ మాటకు చంద్రబాబుకు ఏం చెప్పాలో అర్థంకాక... మనకంటే తిక్కోళ్లు కేంద్రంలో వున్నట్లున్నారు పవన్, బడ్జెట్‌లో వాళ్లు మనకిచ్చిన లెక్కలు చూసాక నాకు తిక్కరేగుతుంది. మీరు ఇక్కడకు రండి, కలిసి మాట్లాడుకుందామని చెప్పాడు. వెంటనే పవన్ ఫోన్ పెట్టేసి నేరుగా చంద్రబాబు ఇంటికి వెళ్లాడు. చంద్రబాబు చాలా దిగులుగా కూర్చుని ఉన్నాడు. పవన్ వుండి... మీరు ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు మరిచారు, రాజధాని పేరుతో పచ్చటి పొలాలను లాగేసుకుంటున్నారు... ఇదేం బాగాలేదన్నాడు. చంద్రబాబు దానికి... లేదు పవన్, పచ్చటిపొలాల స్థానంలో పంచరంగుల రాజధానిని నిర్మించాలనుకుంటున్నాం, ఇప్పుడు అక్కడ కేవలం పచ్చదనం మాత్రమే వుంది. మేం సింగపూర్ నుండి తెప్పించిన ప్లాన్ ప్రకారం చేస్తే ఆకాశాన్నంటే భవనాలతో పాటు అక్కడ ఉద్యాన వనాలు కూడా వస్తాయి. ఆ ఉద్యానవనాలలో మల్లె, సంపెంగ వంటి తెల్లపూలు పూసే మొక్కలను, ఎరుపు, తెలుపు, కాషాయం కలర్‌లలో పూసే గులాబీ మొక్కలను, పసుపురంగులో వుండే బంతి, చామంతి పూల చెట్లను ఇంకా కనకాంబరాలు, జాజిమల్లి, మొగలి పూలచెట్లు పెంచుతాం. కాబట్టి పచ్చదనంతో పాటు అక్కడ అన్ని రంగులు కనిపిస్తుంటాయని చెప్పాడు. అయితే ఇక దేనికి ఆలస్యం, వెంటనే పని మొదలు పెట్టొచ్చు కదా అని పవన్ అడిగాడు. మావైపు నుండి అంతా రెడీ అయ్యింది, సింగపూర్ కన్సెల్టెన్సీ వాళ్లు బ్లూప్రింట్ కూడా ఇచ్చారు అని బాబు చెప్పాడు. ఇంకేం కావాలని పవన్ అడిగాడు. కేంద్రం ఓ లక్ష కోట్లిస్తే ఈ బ్లూప్రింట్ ప్రకారం సగం రాజధానినన్నా కట్టొచ్చు. మనం నూరు అంతస్థుల భవనాల సముదాయాలు కట్టుకోవాలని డబ్బులడుగుతుంటే వాళ్లు మాత్రం రేకులషెడ్డు వేసుకోవడానికి సరిపోయేంతగా కూడా నిధులివ్వడం లేదని బాబు వాపోయాడు. అయితే ఇప్పుడేం చేద్దామని పవన్ అడిగాడు. ఇద్దరం ఢిల్లీకి పోయి కేంద్రాన్ని నిధులు, విభజన హామీల విషయమై నిలదీద్దామని చంద్రబాబు అన్నాడు. పవన్ ఓకే అనడంతో ఇద్దరూ కలిసి ఢిల్లీకి పయనమయ్యారు.

★★★★★

కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ కార్యాలయం. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు అక్కడకు వెళ్లారు... వీళ్లిద్దరినీ చూడగానే అరుణ్‌జైట్లీలో పెద్దరియాక్షనేమీ లేదు. ఏదో పనిమీద వచ్చిన వ్యాపారవేత్తలై ఉంటారన్నట్లు చూసి కూర్చోండని చెప్పి, ఏం పనిమీద వచ్చారని అడిగాడు. చంద్రబాబు వుండి... సార్, ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో పార్లమెంటులో మా రాష్ట్రానికిచ్చిన హామీలను నెరవేర్చమనడానికి వచ్చాం. బడ్జెట్‌లో మా రాష్ట్రానికి ప్రత్యేక నిధులేమీ లేవు అని చెప్పాడు. అరుణ్‌జైట్లీ అందుకు... విభజన ఏంటి, హామీలేంటి, అసలు ఆంధ్రప్రదేశ్‌ను ఎప్పుడు విడదీశారు. అయినా దానితో మాకు సంబంధమేంటి, అసలు మీరెవరు? అని ప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు చంద్రబాబు, పవన్‌ల తలలు వెయ్యి కిలోమీటర్ల వేగంతో తిరగసాగాయి. కొంతసేపటికి చంద్రబాబు తేరుకుని... సార్, నేను చంద్రబాబును అని గుర్తు చేసాడు. చంద్రబాబా... ఆయనెవరు? అని జైట్లీ అన్నాడు. దాంతో బాబుకు నోట మాట రాలేదు. ఇక్కడ ఎంత సేపున్నా లాభం లేదనుకుని లేచి బయటకొచ్చారు. ఎంతైనా మన రాష్ట్రం వాడు, మన తెలుగోడు, కన్న ఊరు, కన్నతల్లి, కన్నజిల్లా, కన్న దేశం అంటూ ఎప్పుడూ గొప్పగా చెప్పే... వెంకయ్య కాడికి పోతే ఫలితముంటుందని ఇద్దరూ వెంకయ్య నాయుడు ఇంటికెళ్లారు. వెంకయ్య వరండాలోనే కూర్చుని పేపర్లు చదువుతున్నాడు. నమస్తే సార్, అని పవన్ పలుకరించాడు. వెంకయ్య ప్రతి నమస్కారం చేసి, ఎవరు మీరు, ఎక్కడ నుండి వచ్చారని అడిగాడు. దీంతో ఇద్దరికీ స్టార్టింగ్‌లోనే షాకిచ్చినట్లయ్యింది. అయినా తమాయించుకుని, మేం సార్ చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లం... మొన్న ఎన్నికల్లో అందరం కలిసి ఓట్లడిగాం కదా సార్ అన్నారు. దానికి వెంకయ్య... అవన్నీ నాకు గుర్తులేవు కానీ, ఇంతకీ మీరొచ్చిన పని చెప్పండని అన్నాడు. ఆంధ్రప్రదేశ్ విభజన టైంలో మీరే కదా సార్ రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేక హోదా కావాలని పోరాడింది. అలాగే అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ చేత రాష్ట్రానికి ఎన్నో హామీలిప్పించారు. అవన్నీ అడగడానికొచ్చామన్నాడు. హామీలా... నేనిప్పించానా... ఏమో నాకు గుర్తు లేదు. అలాంటిదేదన్నా గుర్తొస్తే ఫోన్ చేస్తాను రండి అని చెప్పి సెషన్స్‌కు టైం అయ్యింది అంటూ లేచాడు. చంద్రబాబు, పవన్‌లు ఉసూరుమంటూ లేచారు. ఇక చివరి ఆశాదీపం ప్రధాని అనుకున్నారు. వెంటనే ప్రధాని కార్యాలయానికి చేరుకున్నారు. నరేంద్ర మోడీ తన ఛాంబర్‌లో కూర్చుని ఫైళ్లు చూస్తున్నాడు. చంద్రబాబు, పవన్‌లు ఆయన కెదురుగా కూర్చున్నారు. మోడీ వాళ్లిద్దరినీ చూసాడు. వెంటనే టేబుల్ సొరుగు తీసి ఒక ఫోటోల కట్టను బయటకు తీసాడు. వాటిలో ఒక్కో ఫోటోను చూస్తూ ఎదురుగా వున్న బాబు, పవన్‌ల వైపు చూస్తున్నాడు. అలా ఆ కట్టలోని ఫోటోలన్నీ చూసినా ఆ ఫోటోల్లోని ఫేస్‌లకు బాబు, పవన్ ఫేస్‌లకు మ్యాచింగ్ కాలేదు. అప్పుడు ఎవరు మీరు అంటూ మోడీ ప్రశ్నించాడు. సార్, నేను చంద్రబాబును, ఈయన పవన్‌కల్యాణ్, 2014 ఎన్నికల్లో మీ కోసం మేం పనిచేశాం. మేము మీ ఫ్రెండ్స్‌మి అని చెప్పాడు. నా ఫ్రెండ్స్ ఫోటోలన్నీ నా దగ్గరున్నాయి. వాటిలో మీ ఫోటోలు లేవు. మరి నాతో కలిసి మీరు తీయించుకున్న ఫోటోలు ఏమైనా మీ వద్ద ఉన్నాయా? చూపిస్తే మీరు నా ఫ్రెండ్స్ అని నమ్ముతానని మోడీ అన్నాడు. మాకు ఈ పరిస్థితులెదురవుతాయని తెలియక తేలేదు సార్, అయినా ఇప్పుడు మీతో చెట్టాపట్టాలేసుకుని తిరగడానికి రాలేదు. విభజన సమయంలో మీరిచ్చిన హామీలను నెరవేర్చమని కోరడానికి వచ్చామని చంద్రబాబు చెప్పాడు. విభజన హామీలా... అసలు విభజన అంటే ఏంటి... అని మోడీ అడిగాడు. అందుకు చంద్రబాబు... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లును పార్లమెంటులో పెట్టారు... అప్పుడే మీరు బిడ్డకు పురుడుపోసి తల్లిని చంపారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేస్తానని అన్నారు. ఇవన్నీ అప్పుడే మరచిపోయారా అని ఆవేదనగా అడగసాగాడు. వెంటనే మోడీ... సెక్యూరిటీ అంటూ కేకేసాడు. వెంటనే నలుగురు సెక్యూరిటీ సిబ్బంది వచ్చారు. మోడీ వుండి... పాపం వీళ్లెవరో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు. తీసుకెళ్లి మానసిక చికిత్సాలయంలో చేర్చండని ఆదేశించాడు. అప్పుడు ఇద్దరు... అవసరం లేదులే సార్, హైదరాబాద్‌లో ఎర్రగడ్డ హాస్పిటల్ మాకు కన్వీనెంట్‌గా వుంటుందని చెప్పి బయటకొచ్చారు. పవన్ వుండి... చూసారా సార్, వీళ్లంతా ఇచ్చిన హామీలను మరచిపోయారు... అందరు కూడా 'గజిని' సినిమాలో సూర్యలాగా నటిస్తున్నారు, వీళ్లంటే పోనివ్వండి, కనీసం ముఖ్యమంత్రిగా మీరన్నా ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి ఈ పవర్‌స్టార్ పరువు నిలబెట్టాలన్నాడు. వెంటనే చంద్రబాబు... ఎవరు తమ్ముడూ నువ్వు... పవరు, పరువు అంటున్నావు, ఏదైనా మానసికవ్యాధితో బాధపడుతున్నావా... వెంటనే డాక్టర్‌కు చూపించుకో అని అన్నాడు. ఆ మాటతో పవన్‌కు పట్టపగలే ఆకాశంలో చుక్కలు కనిపించసాగాయి.

కదంబం

## లిక్ కిక్కులు

- వంజవాక సతీష్‌కుమార్‌రెడ్డి
నెల్లూరు. 9493234515

బిళ్ళం కోడు,
ఎకరం బీడు,
కట్టె పేడు –
హీనంగా చూడకు దేన్నీ!
సెక్స్ సింబల్సేనోయ్ అన్నీ!
వాల్ పోష్టరూ,
కలర్ కేలండరూ,
వీక్లీ పేపరూ –
నీవైపే చూస్తూ ఉంటాయ్!
తమ లోతు కనుక్కోమంటాయ్!
తలుపు కంత,
కల్లు ముంత,
బురద గుంట –
కాదేదీ బూతు కనర్హం!
ఔనౌను శ్లేష అనర్థం!
ఉండాలోయ్ 'కామా'వేశం!
కానీవోయ్ షడ్రసోపేతం!
దొరకదటోయ్ ఖుషీ లేశం?
కళ్ళంటూ ఉంటే చూసీ!
హక్కుంటే కామించేసీ!
తెలుగు సినిమా ఒక గాఢ ప్రలోభం!
ప్రేక్షకుడొక దీపపు శలభం!
(శ్రీశ్రీ గారికి క్షమాపణలతో..)



ప్రపంచ తెలుగు రచయితల

## మహాసభల్లో నెల్లూరీయులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఫిబ్రవరి 21, 22 తేదీలలో విజయవాడలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విశ్వనాథ సత్యనారాయణ సభా ప్రాంగణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరు కవులు రాచపాళెం రఘు, కోలపల్లి ఈశ్వర్, జంజం కోదండరామయ్య, కె.మురళీమోహన్‌రాజు, గాలి లలిత, శానంపూడి కృష్ణయ్య, టంగుటూరి మహబూబ్, బొగ్గరపు రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొని తమ కవితల్ని వినిపించి సభికులను రంజింపజేశారు. అనంతరం మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఏపి శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, తెలుగు విశ్వ విద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ కుమారి ఆవుల మంజులత, సినీనటుడు తనికెళ్ళ భరణి, సినీ గేయరచయిత సుద్ధాల అశోక్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలలో

## 'గీతాంజలి' విద్యార్థుల ప్రతిభ



ఫిబ్రవరి 27వతేదీ నుండి మార్చి1వ తేదీ వరకు కడపజిల్లా ప్రొద్దుటూరు సిబిఐటి, విబిఐటి ఇంజనీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన జెఎన్‌టియు అనంతపూర్ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలలో 'గీతాంజలి' ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచి తమ సత్తా చాటుకున్నారని కళాశాల సిబ్బంది పేర్కొన్నారు.

## డిఎస్‌సి గిరిజన అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే మే నెలలో నిర్వహించే డిఎస్‌సి–2015 పరీక్షలకు హాజరయ్యే గిరిజన అభ్యర్థులకు గిరిజన సంక్షేమశాఖ ద్వారా 90రోజులు ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఐటిడిఏ(యానాదులు) ప్రాజెక్ట్ అధికారి వై.వెంకటేశ్వర్లు తెలిపారు. శిక్షణాకాలంలో అవసరమైన స్టడీమెటీరియల్ ఉచితంగా సరఫరా చేస్తామని, శిక్షణ పొందగోరు గిరిజన అభ్యర్థులు వివరాలను twiss.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 10వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9618002026 నెంబరులో సంప్రదించాలని కోరారు.

# తెలుగుగంగకు అటవీ అనుమతులు

**- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి**



ఎంతోకాలంగా అపరిష్కృతంగా వున్న తెలుగు గంగ కాలువలకు అటవీశాఖ అనుమతులు లభించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పోలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు జిఓఎంఎస్ నెం.26ను ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీనివల్ల 1.15 లక్షల ఎకరాలకు సాగునీరు అందేందుకు మార్గం సుగమమైందని తెలిపారు. ఆదివారం నెల్లూరు ఆదిత్యనగర్‌లోని తన కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అటవీశాఖకు చెందిన దాదాపు 790ఎకరాలకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని వెల్లడించారు. దీనికి ప్రత్యామ్నాయంగా రూ.63కోట్లు విలువైన భూములను అటవీశాఖకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ, నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులు చెన్నైలో ఉన్న అదనపు పిసిసిఎఫ్ కేఎస్‌రెడ్డితో సంప్రదింపులు జరిపి అనుమతులు తీసుకొచ్చారని వివరించారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ నాయకులు జడ్.శివప్రసాద్, కోడూరు కమలాకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరుదాటి తెప్ప తగలేసారు!



కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాలు అది చేస్తాం ఇది చేస్తామని ఆంధ్రా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లే యించుకుని ఇప్పుడు దారుణంగా మోసం చేస్తున్నాయని పిసిసి ఉపాధ్యక్షులు, మాజీఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి విమర్శించారు. ఈ నెల 1వ తేదీన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరులోని కిసాన్‌నగర్, ఏసి మార్కెట్ వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకా మాట్లాడుతూ రెండు పార్టీలు కూడా ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఓ పక్క నిధులివ్వకుండా, ప్రత్యేక హోదా ప్రకటించకుండా ఆంధ్రా ప్రజలను కేంద్రం దగా చేసింది. ఇంకోపక్క రైతు ఋణమాఫీ, డ్వాక్రా ఋణాల మాఫీ అంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని సింగపూర్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధనుంజయరెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారావు, షఫి, జయమ్మ, నాగమ్మ, ప్రేమ్, అంజి, చక్రి, సుజాత, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డైనమిక్ యువతులకు అవార్డులు




అన్నాడిఎంకె అధినేత్రి జయలలిత జన్మదినాన్ని పురస్కరించుకొని తమిళనాడు తెలుగుయువశక్తి ఆధ్వర్యంలో అమ్మ యంగ్ ఇండియా అవార్డులను ప్రదానం చేశారు. జయలలిత పేరిట సినీ, మీడియా, క్రీడా, సామాజిక సేవా రంగాల్లో రాణిస్తున్న డైనమిక్ యువతులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు.

ఈ యేడాది జయలలిత 67వ పుట్టినరోజును పురస్కరించుకొని తమిళనాడు తెలుగు యువశక్తి ఆధ్వర్యంలో పదిరోజుల పండుగను నిర్వహించారు. చివరిరోజు ఆదివారం చెన్నైలోని రాఫీసీతై హాల్‌లో అమ్మ యంగ్ ఇండియా అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాక్షి తెలుగు దినపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ దిలీప్‌రెడ్డి, అపోలో గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రీతారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. తమిళనాడు తెలుగుయువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డిలు అవార్డు గ్రహీతులను అవార్డులతో సత్కరించారు.

సినీ రంగంలో ప్రముఖ హీరోయిన్ కాజల్ అగర్వాల్(స్పెషల్ అవార్డ్), విమలారామన్, మధుశాలినీ, అక్షపర్వసానె, షాలినీ నాయుడులకు, మీడియా రంగంలో స్వప్న(సాక్షి టివి), కాజల్ అయ్యర్(సిఎన్ఎన్ ఐబిఎన్), కత్తి కార్తీకా(వి6), దీప్తి వాజ్‌పైలకు, పబ్లిక్‌సర్వీస్ రంగంలో ఆదాయపన్ను శాఖాధికారిణి ఐఆర్ఎస్ జెఎం జమునాదేవికు, సోషల్ సర్వీస్ రంగంలో అశ్విని అంగాడి, స్పోర్ట్స్ రంగంలో క్రికెటర్ శైలజలకు యంగ్ ఇండియా అవార్డులను అందజేశారు. ఔత్సాహికులను ప్రోత్సహించేలా సినీ నేపథ్యగాయని వీణా ఘంటసాల, తందీ టివి విలేకరి శాంతిలకు అమ్మ యంగ్ ఇండియా అవార్డులను అందజేశారు.




## నెల్లూరులో వైద్య అద్భుతం

# 'అపోలో' ఆసుపత్రి

***మన జిల్లాలో ఎవరికి జబ్బు చేసి ప్రాణాలమీదకొచ్చినా మెరుగైన వైద్యం కోసం చెన్నైకు పరుగులు తీయాల్సి వస్తుంది. చెన్నైలో వైద్యం అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది అపోలో హాస్పిటలే. డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఆధ్వర్యంలో దేశవిదేశాలలో విస్తరించబడి ప్రతిరోజూ లక్షలాది వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యసేవలందిస్తున్న అపోలో హాస్పిటల్స్ అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందాయి.***

ఇప్పటివరకు నెల్లూరుజిల్లా వాళ్లు మెరుగైన వైద్యం అంటే చెన్నైలోని అపోలో ఆసుపత్రికి పరుగులు తీస్తూ వచ్చారు. కాని ఇప్పుడు 'అపోలో' ఆసుపత్రే మన ముంగిటకు నడిచొచ్చింది. అత్యున్నత ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సౌకర్యాలతో మనముందు నిలిచింది. నెల్లూరులోని ముత్తుకూరురోడ్డులో ఆధునాతనంగా నిర్మించిన 'అపోలో స్పెషాలిటి' ఆసుపత్రి నెల్లూరీయుల సేవకు సిద్ధమైంది. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ ఆసుపత్రిని జిల్లా ప్రజల సేవకు అంకితం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డితో పాటు రాజ్యసభసభ్యులు డాక్టర్ టి.సుబ్బరామి రెడ్డి, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, సినీనటుడు, మాజీమంత్రి చిరంజీవిలు పాల్గొనబోతున్నారు.

ఈ ఆసుపత్రి ఎంతో అధునాతనంగా కట్టారు. ప్రతి విభాగం లోనూ నిపుణులైన వైద్యులను నియమించారు. ఇక స్పెషల్ కేసుల కోసం చెన్నై అపోలో నుండి వైద్యులు వచ్చే వెసలుబాటు కల్పించారు. ఎక్కడైనా అపోలో ఆసుపత్రిలోకి వెళితే ఎక్కడా ఆసుపత్రి వాతావరణం కనిపించదు. స్టార్ హోటల్‌లో వున్నంత ప్రశాంత వాతావరణం ఉంటుంది. నెల్లూరు 'అపోలో'లోనూ అదే ప్రశాంతత కనిపిస్తుంది. ఇక 'అపోలో'లో నర్సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అపోలో ఆసుపత్రులలో నర్సులు అందించే సేవలు ఆత్మీయతకు అద్దం పడుతుంటాయి. ఇక్కడ రోగులు సగం కోలుకునేది నర్సుల సేవల వల్లనే!

ఏదేమైనా అపోలో ఆసుపత్రి రాకతో నెల్లూరు బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఈ అపోలో ఒక్క నెల్లూరుజిల్లా వారికే కాదు ప్రకాశం, చిత్తూరు, కడప, గుంటూరు జిల్లా వాళ్లకు కూడా ఉపయోగపడుతుందనడంలో అతిశయోక్తి లేదు. నెల్లూరుకు వైద్యవరంలా 'అపోలో' ఆసుపత్రిని అందించిన డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డికి 'లాయర్' అభినందనలు.






Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com